విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com
# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 208 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | డిసెంబర్ 2024 | వెల : రూ 10/-



## కుంభమేళాలో మరోసారి
# అగ్ని ప్రమాదం

- కదిలిస్తే కన్నీటి కథలే..
- కుంభమేళా మిగిల్చిన చేదు అనుభవాలు
- అగ్ని ప్రమాదంలో టెంట్లు దగ్ధం
- తొక్కిసలాట ఘటనపై సుప్రీంకోర్టులో పిటిషన్




ప్రయాగ్‌రాజ్
తొక్కిసలాట ఘటన తర్వాత ఆచూకీ తెలియకుండా పోయిన తమ వారి కోసం చాలా మంది వెతుకుతూ కన్పించారు. క్షతగాత్రులు

-మిగతా 3 లో


## నేటి నుంచి
# పార్లమెంట్

### ఆమోదం కోసం 16 బిల్లులు జాబితా



- నిరుద్యోగం, ధరల పెరుగుదల, కుంభమేళా తొక్కిసలాట పై ప్రతిపక్షాలు పట్టు
- అన్ని పార్టీలూ సహకరించాలి : కిరణ్ రిజిజు
- సభలు సజావుగా జరిగేందుకు సిద్ధం : ప్రతిపక్షాలు
- సభలను ప్రారంభించనున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- రేపు కేంద్ర బడ్జెట్





న్యూఢిల్లీ
ప్రజా సమస్యలపై చర్చించాలని ప్రతిపక్షాలు పట్టు బట్టాయి. దేశంలో నిరుద్యోగం, ధరలు పెరుగుదలతోపాటు కుంభమేళా తొక్కిసలాటపై చర్చకు డిమాండ్ చేశాయి. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలకు ముందు గురువారం పార్లమెంట్ అనెక్స్ భవనంలో అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, కిరణ్ రిజిజు, జె.పి నడ్డా, అర్జున్

-మిగతా 3 లో



## విద్యుత్ సామర్థ్యం పెంపులో మరో ముందడుగు

- హిమాచల్‌ప్రదేశ్ హైడ్రోఎలక్ట్రిక్ ప్రాజెక్టులపై ఆసక్తి
- ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్‌తో డిప్యూటీ సీఎం భట్టి భేటీ

హైదరాబాద్
తెలంగాణ విద్యుత్ సామర్థ్యాన్ని పెంపొందించడంలో రాష్ట్ర ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సూచనలతో

-మిగతా 3 లో



## రాహుల్ గాంధీపై పరువు నష్టం కేసు

11కు విచారణ వాయిదా

సుల్తాన్‌పూర్
కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీపై పరువు నష్టం కేసు విచారణ ఫిబ్రవరి 11కు వాయిదా పడింది. షెడ్యూల్ ప్రకారం ఎంపీ,

-మిగతా 3 లో



## శాంతి, అహింసల ఆచరణే అసలైన నివాళి

- మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా గవర్నర్, సీఎం నివాళులు

హైదరాబాద్
గాంధీజీ సూచించిన శాంతి, అహింసల ఆచరణే ఆయనకిచ్చే అసలైన నివాళి అని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం హైదరాబాద్ లంగర్ హౌస్‌లోని బాపూఘాట్‌లో వారు గాంధీజీ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు. మహాత్మాగాంధీ

-మిగతా 3 లో


## జీహెచ్‌ఎంసీ కౌన్సిల్
# రసాభాస

- రెండు గంటల్లో ఐదుసార్లు వాయిదా
- మేయర్ పోడియాన్ని చుట్టుముట్టిన బీఆర్‌ఎస్ సభ్యులు
- వారిని బయటకు తీసుకెళ్లిన మార్షల్స్
- చర్చ లేకుండానే రూ.8,440 కోట్ల బల్దియా వార్షిక బడ్జెట్ ఆమోదం
- మాజీ ప్రధాని డా.మన్మోహన్‌సింగ్ మృతికి సభ్యుల సంతాపం
- మహాత్మాగాంధీకి నివాళులు



హైదరాబాద్
జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన గురువారం జరిగిన కార్పొరేషన్ 10వ సాధారణ సమావేశం రసాభాసగా కొనసాగింది. రెండు గంటల్లో ఐదుసార్లు వాయిదా పడింది. ఉదయం 10:30 గంటలకు మొదలైన సభలో మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్‌సింగ్ మృతికి కౌన్సిల్ సభ్యులు సంతాపం తెలుపుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.

-మిగతా 3 లో






## శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపు కాల్

- ఫోన్ చేసిన వ్యక్తి మతిస్థిమితం లేని వానిగా గుర్తింపు

హైదరాబాద్
హైదరాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని పేల్చి వేస్తామని గురువారం బెదిరింపు కాల్ రావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఫోన్ చేసి

-మిగతా 3 లో



## గగనతలంలో ఘోరం

- అమెరికాలో విమానాన్ని ఢీకొన్న సైనిక హెలికాప్టర్
- నదిలో పడిన శకలాలు
- 28 మృతదేహాల వెలికితీత
- మిగిలిన వారి కోసం కొనసాగుతున్న సహాయ చర్యలు
- రెండింటిలోనూ మొత్తం 67మంది

వాషింగ్టన్:
అమెరికా రాజధాని వాషింగ్టన్ గగనతలంలో ఘోర విమాన ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం జరిగినపుడు హెలికాప్టర్‌లో ముగ్గురు వున్నారు. విమానంలో 60మంది ప్రయాణికులు కాగా, నలుగురు సిబ్బంది వున్నారు.


-మిగతా 3 లో

## నాలుగేళ్ల బాలుడికి హెచ్ఎంపీవీ..




**-హైదరాబాద్**
నాలుగేళ్ల బాలుడికి హ్యూమన్ మెటాప్‌న్యూమోవైరస్ సోకింది. ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. బాలుడి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని చెప్పారు. గుజరాత్‌లో ఈ కేసుల సంఖ్య 8కి చేరినట్లు వెల్లడించారు. జనవరి 28న అహ్మదాబాద్‌లోని గోటా ప్రాంతానికి చెందిన నాలుగేళ్ల బాలుడు జ్వరం, దగ్గుతో బాధపడ్డాడు. ఎస్‌జీవీపీ ఆసుపత్రిలో అడ్మిట్ కావడంతో వైద్య పరీక్షలు నిర్వహించారు. దీంతో ఆ బాలుడికి హెచ్ఎంపీవీ సోకిందని అదే రోజున నిర్ధారించినట్లు అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారి తెలిపారు. ఆ బాలుడు ఇటీవల విదేశాల్లో ప్రయాణించినట్లు చెప్పారు. కాగా, గుజరాత్‌లో ఇప్పటి వరకు 8 హెచ్ఎంపీవీ కేసులు నమోదయ్యాయి. అహ్మదాబాద్‌లో ఏడు, సబర్కాంత జిల్లాలో ఒక కేసు వెలుగుచూశాయి. అహ్మదాబాద్‌లోని ఆసుపత్రుల్లో చేరిన ఆరుగురు రోగులను పూర్తిగా కోలుకున్న తర్వాత డిశ్చార్జ్ చేసినట్లు అధికారులు వెల్లడించారు.

## భారత్ కు రానున్న ఓపెన్ ఏఐ సీఈఓ..




**హైదరాబాద్**
చాట్‌జీపీటీ మాతృసంస్థ ఓపెన్ ఏఐ సీఈవో శామ్ ఆల్ట్‌మన్ త్వరలో భారత్‌కు రానున్నారు. వచ్చే వారంలో భారత్‌లో పర్యటించి ఇక్కడి అధికారులతో భేటీ అవుతారని సమాచారం. భారత్‌లో ఓపెన్ ఏఐ న్యాయపరమైన చిక్కులు ఎదుర్కొంటోంది. మరోవైపు చైనా ఏఐ డీప్‌సీక్ రాకతో ఈ విభాగంలో గట్టి పోటీ నెలకొంది. ఈ తరుణంలో ఆల్ట్‌మన్ పర్యటన చేపట్టనుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. ఫిబ్రవరి 5న ఢిల్లీకి వచ్చే అవకాశం ఉందని, అయితే షెడ్యూల్‌లో మార్పు ఉండొచ్చని అంతర్జాతీయ మీడియా కథనాలు చెబుతున్నాయి. అయితే దీనిపై అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు.

## నోబెల్ శాంతి బహుమతికి మస్క్ నామినేట్



**వాషింగ్టన్**
అమెరికన్ బిలియనీర్ ఎలాన్ మస్క్ ఈ ఏడాది నోబెల్ శాంతి పురస్కారానికి నామినేట్ అయ్యారు. వాక్ స్వాతంత్ర్యం, మానవ హక్కుల రక్షణ కోసం చేస్తున్న కృషికి గుర్తింపుగా ఆయన పేరు నామినేట్ అయ్యిందని యూరోపియన్ పార్లమెంట్ సభ్యుడు బ్రాంకో గ్రిమ్స్ తన ఫేస్‌బుక్ పోస్ట్‌లో వెల్లడించారు.ఎలాన్ మస్క్ పేరును నామినేట్ చేస్తూ నార్వే నోబెల్ కమిటీ ముందు పిటిషన్ దాఖలైనట్టు గ్రిమ్స్ తెలిపారు. టెస్లా, స్పేస్-ఎక్స్ సంస్థలకు సీఈవోగా ఉన్న ఎలాన్ మస్క్‌ను ట్రంప్ సర్కార్ 'డోజ్' హెడ్‌గా నియమించింది.

## మోనాలిసాకు బాలీవుడ్ చాన్స్



**మహా కుంభ మేళా**
మహా కుంభ మేళాలో వైరల్ అయిన మోనాలిసా భోస్లే (16) బాలీవుడ్ చాన్స్ దక్కించుకుంది. హిందీ సినిమా 'ది డైరీ ఆఫ్ మణిపూర్'తో ఆమె తెరంగేట్రం చేయనుంది.రచయిత, దర్శకుడు సనోజ్ మిశ్రా ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో తెలిపిన వివరాల ప్రకారం, ఆయన మధ్యప్రదేశ్‌లోని ఖర్గోన్‌లో ఉంటున్న మోనాలిసాను, ఆమె కుటుంబ సభ్యులను కలిశారు. ఈ సినిమాలో నటించేందుకు ఆమె సంతకం చేసింది. చిత్రీకరణ ఫిబ్రవరిలో ప్రారంభమవుతుంది. ఇతర వివరాలను ఇరువురూ వెల్లడించలేదు.

# సుప్రీంకోర్టు కాన్స్టిట్యూషనల్ బెంచ్‌కు రాష్ట్ర ప్రభుత్వం వెళ్లాలి

- పీజీ మెడికల్ సీట్లలో స్థానిక కోటా రద్దుపై మాజీ మంత్రి హరీశ్ రావు ఆందోళన
- కేంద్ర మంత్రులు, బీజేపీ ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి తేవాలని డిమాండ్



**హైదరాబాద్**
సుప్రీంకోర్టు కాన్స్టిట్యూషనల్ బెంచ్‌కు రాష్ట్ర ప్రభుత్వం వెళ్లాలని వైద్యారోగ్యశాఖ మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే టి.హరీశ్ రావు డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు పీజీ మెడికల్ సీట్లలో స్థానిక కోటా రద్దు చేయడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో తెలంగాణ విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందని హెచ్చరించారు. దీనిపై కేంద్ర మంత్రులు, బీజేపీ ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పీజీ మెడికల్ సీట్ల రిజర్వేషన్ల విషయంలో 50 శాతం లోకల్ రిజర్వేషన్ వర్తించదని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు తెలంగాణతో పాటు, దక్షిణాది రాష్ట్రాల విద్యార్థులకూ తీవ్ర నష్టం కలిగించే విధంగా ఉందని తెలిపారు. మెడికల్ కాలేజీల్లో అగ్రగామి ఉన్న తెలంగాణలో ఈ తీర్పుతో స్థానిక విద్యార్థులు వైద్య విద్య చదివే అవకాశం కోల్పోయే ప్రమాదం ఉందని చెప్పారు. మాజీ సీఎం కేసీఆర్ వైద్యవిద్య అభివద్ధి కోసం ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయడంతో 10 ఏళ్లలో వాటి సంఖ్య ఐదు నుంచి 34కు చేరాయని గుర్తుచేశారు. దీంతో ప్రతి లక్ష జనాభాకు 19 ఎంబీబీఎస్ సీట్లతో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో, పీజీ సీట్లలో రెండో స్థానంకు చేరిందని చెప్పారు. రాష్ట్రంలో 2,924 పీజీ సీట్లు ఉండగా, 50 శాతం లోకల్ రిజర్వేషన్ ప్రకారం, 1,462 పీజీ సీట్లు తెలంగాణ ప్రాంత విద్యార్థులకు మాత్రమే వచ్చేవనీ, అయితే తాజా తీర్పుతో ఆ 1,462 సీట్లు కూడా ఆల్ ఇండియా కోటాలోకి పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అంటే వంద శాతం సీట్లు నేషనల్ పూల్ కే తరలిపోతున్నాయని వివరించారు. ఒక్క తెలంగాణే కాక దక్షిణాది రాష్ట్రాలైన కర్ణాటక, తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్ విద్యార్థులదీ ఇదే పరిస్థితి అని చెప్పారు. తెలంగాణలో ఒక పీజీ స్టుడెంట్ 12,799 మందికి వైద్య సేవలందిస్తే, కర్ణాటకలో 10,573 మందికి, ఏపీలో 15,079 మందికి, తమిళనాడులో 15,123 మందికి, కేరళలో 18,662 మందికి సేవలు అందిస్తున్నారని చెప్పారు. అదే ఉత్తరాది రాష్ట్రాల్లో దీనికి రెండు, మూడు రెట్లున్నారన్నారు. దేశ సగటు 20,460గా ఉందని తెలిపారు. ఈ తీర్పుతో పీజీలో ఇన్‌సర్వీస్ కోటా అనేది ప్రశ్నార్థకం అవుతుందని చెప్పారు. 2019 జులై 19న లోక్‌సభలో ఎంపీ మనోజ్ కోటక్ అడిగిన ప్రశ్నకు 'హెల్త్ ఈజ్ ఎ స్టేట్ సబ్జెక్' అని స్పష్టంగా చెప్పారనీ, రాష్ట్ర ప్రభుత్వంలోని మెడికల్ కాలేజీలు రాష్ట్ర ప్రభుత్వ నిధులతో నడుస్తాయి. పీజీ విద్యార్థులకు ఇచ్చే స్టైఫండ్స్ కూడా రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుందని గుర్తు చేశారు. స్థానిక రిజర్వేషన్ లేని పక్షంలో ప్రభుత్వాలు చేస్తున్న ఖర్చులకు, వైద్య విద్యార్థుల సేవలు ఆయా రాష్ట్రాల్లో వినియోగించుకునే అవకాశం లేకుండా పోతుందని చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పుతో రాష్ట్ర ప్రయోజనాలకు నష్టం జరిగే అవకాశం ఉందని భావించిన తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టు కానిస్టిట్యూషనల్ బెంచ్ కు పోవాలని నిర్ణయించిందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం కూడా వెళ్లాలని డిమాండ్ చేశారు

# వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్లు

- సీఎంకు ముత్తినేని కృతజ్ఞతలు



**-హైదరాబాద్**
ఉన్నత విద్యలో వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్లు కల్పించినందుకు సీఎం రేవంత్‌రెడ్డికి వికలాంగుల కార్పొరేషన్ చైర్మెన్ ముత్తినేని వీరయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు గురువారం సీఎంను కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లలో వికలాంగులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నట్టు పేర్కొన్నారు. స్వయంగా సీఎం చేతుల మీదుగా వికలాంగురాలికి ఇందిరమ్మ ఇండ్ల ఉత్తర్వులు ఇవ్వటం అభినందనీయమ న్నారు. దీంతో సీఎం వికలాంగులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని తెలిపారు. అందుకే వికలాంగుల ఆత్మబంధువయ్యారని పేర్కొన్నారు. దావోస్ నుంచి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి రూ.1,78,950 కోట్ల పెట్టుబడులను ఆకర్షించారనీ, తద్వారా 49,500 ఉద్యోగాలు రానున్నాయని తెలిపారు. రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత రికార్డు స్థాయిలో గతేడాదితో పోలిస్తే నాలుగు రెట్లకు మించి పెట్టుబడులు తీసుకుని రావటం పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

## మనుషులు పారిశుద్ధ్య పనులు చేయడంపై నిషేధం

-హైదరాబాద్ సహా ఆరు మెట్రో నగరాలకు వర్తింపు
-సుప్రీంకోర్టు ఆదేశాలు

**న్యూఢిల్లీ**
పారిశుద్ధ్య కార్యక్రమాల్లో, మురుగునీటి కాలువలను శుభ్రపరచడంలో మానవులను వినియోగించడంపై సుప్రీంకోర్టు ఈ నెల 29న నిషేధం విధించింది. హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, కోల్‌కతా, బెంగళూరు మెట్రో నగరాలకు ఈ ఆదేశాలు వర్తిస్తాయని తెలిపింది.బలరామ్ సింగ్ దాఖలు చేసిన పిటిషన్‌పై ఈ ఆదేశాలను ఇచ్చింది. ఈ పనుల కోసం మానవులను వినియోగించడాన్ని నిలిపేయడానికి చేపడుతున్న చర్యలను ఫిబ్రవరి 13లోగా తెలియజేయాలని సుప్రీం ఆదేశించింది.



## త్వరలో ఇండియా మాడల్ 'ఏఐ'

కేంద్ర ఐటీ మంత్రి అశ్వినీ వైష్ణవ్

**భువనేశ్వర్** సొంత కృత్రిమ మేధ(ఏఐ) మాడల్ అభివృద్ధికి భారత్ చేరువలో ఉన్నట్టు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. భువనేశ్వర్‌లో 'ఉత్కర్ష్ ఒడిశా' సమావేశంలో బుధవారం ఆయన ప్రసంగించారు.ఏఐ మాడల్ అభివృద్ధి కోసం ఆరు సంస్థలు ప్రధానంగా పని చేస్తున్నాయని మరో 4 నుంచి 10 నెలల్లో చాట్‌జీపీటీ, డీప్‌సీక్ లాంటి ఏఐ మాడల్ అభివృద్ధి అవుతుందని ఆయన పేర్కొన్నారు. ఏఐ మాడల్ అభివృద్ధి కోసం గత ఏడాదిన్నరగా అంకుర సంస్థలు, పరిశోధకులు, తమ బృందాలు పని చేస్తున్నాయని

## లిప్‌స్టిక్స్‌తో ఆరోగ్యానికి ముప్పు!

వాటిల్లో అధిక స్థాయిల్లో మెర్క్యురీ.. వెల్లడించిన కేరళ ఆరోగ్య మంత్రి



**తిరువనంతపురం,**
: లిప్‌స్టిక్స్, ఇతర కాస్మటిక్ ఉత్పత్తులతో ఆరోగ్యానికి ముప్పు ఉందని కేరళ ఆరోగ్య శాఖ మంత్రి వీణా జార్జ్ హెచ్చరించారు. కాస్మటిక్స్‌పై ఆమె తాజాగా తన ఫేస్‌బుక్ పోస్ట్‌లో కీలక విషయాలు వెల్లడించారు. కాస్మటిక్ ఉత్పత్తుల్లో అధిక మోతాదుల్లో మెర్క్యురీ, ఇతర ప్రమాదకర రసాయనాలు ఉంటున్నట్టు ఆమె చెప్పారు.ఇది ఆరోగ్యానికి హానికరమని తెలిపారు. కాస్మటిక్స్ కొనేముందు వినియోగదారులు ఆ ఉత్పత్తుల గురించి, తయారుదారు గురించి తెలుసుకోవాలని, లైసెన్స్‌డ్ కంపెనీలే విక్రయిస్తున్నాయా అనేది చూసుకోవాలని ఆమె సూచించారు. కాగా, మెర్క్యురీ అధికంగా ఉన్న ఉత్పత్తులు వాడటం వల్ల చర్మం రంగు మారడం, దద్దుర్లు కావడం, ఉదర, నాడీ సమస్యలు రావడంతో పాటు రోగ నిరోధక వ్యవస్థ దెబ్బతినే ప్రమాదం ఉంటుంది

# కుంభమేళాలో మరోసారి అగ్ని ప్రమాదం

(మొదటి తరువాయి)

చికిత్స పొందుతున్న ఆస్పత్రుల వద్ద పడిగాపులు కాస్తున్నారు. వారిని పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. తొక్కిసలాటలో ఎంత మంది చనిపోయిందీ రాత్రి వరకూ ప్రకటించనే లేదు. సమాచారం అడిగితే అధికారుల నుండి మౌనమే సమాధానంగా వచ్చింది. వదంతులు నమ్మవద్దని, ప్రశాంతంగా ఉండాలని మాత్రం చెప్పారు.

నిద్రావస్థలో వ్యవస్థలు

వాస్తవానికి కుంభమేళాపై ఉత్తరప్రదేశ్‌లోని యోగి ప్రభుత్వం విస్తృత ప్రచారం చేసింది. సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలియజేసేందుకు వ్యవస్థలను ఏర్పాటు చేసింది. ప్రతి దానికీ లెక్కలు చెప్పారు. ప్రత్యేక రైళ్లు ఎన్ని వచ్చాయి? వాటిలో ఎంత మంది ప్రయాణించారు? ఎంత మంది స్నానాలు చేశారు?%ఔ%ఇలా ప్రతి రెండు గంటలకూ ఓ బులెటిన్ విడుదలయ్యేది. కానీ తొక్కిసలాట తర్వాత మృతులు, గాయపడిన వారి సమాచారం అందించడానికి అనేక గంటల సమయం పట్టింది. మృతులు, క్షతగాత్రులు, జాడ తెలియకుండా పోయిన వారి వివరాల కోసం బంధువులు, స్నేహితులు ఇటూ అటూ పరుగులు తీస్తూ అల్లాడిపోయారు.

**కట్టలు తెంచుకున్న ఆగ్రహం**

'నా సోదరి రేణు ఆచూకీ తెలియడం లేదు' అని అజరు కుమార్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రయాగరాజ్‌లోని మోతీలాల్ నెహ్రూ వైద్య కళాశాల ఆస్పత్రి మార్చురీ ఎదుట ఆయన ఆత్రుతగా ఎదురు చూస్తూ కన్పించారు. ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నానని, సమాచారం చెప్పాలని పోలీసులను వేడుకున్నానని, క్యూలో నిలబడి వేచి ఉండమని వారు సలహా ఇచ్చారని తెలిపారు. 'ఆస్పత్రికి ఎన్ని మృతదేహాలు వచ్చాయో వారికి తెలియదా? వారి వద్ద సమాచారమే లేదా?' అని తిరుపతికి చెందిన మనీష్ పాండే ఆగ్రహంతో ప్రశ్నించారు. ఆయన కూడా తన సోదరి కోసం వెదుకుతున్నారు. ఘటనా స్థలంలో చెప్పులు, బట్టలు, నీటి సీసాలు, వ్యక్తిగత సామగ్రి%ఔ%ఇలా అన్నీ చెల్లాచెదురుగా కన్పించాయి. పోలీసులు మానవ హారాన్ని ఏర్పాటు చేసి పరిస్థితిని చక్కదిద్దేందుకు కొంత వరకూ ప్రయత్నించారు. లౌడ్‌స్పీకర్లలో సూచనలు అందించారు. అయినా పెద్దగా ప్రయోజనం లేకపోయింది.

**ఏం జరిగింది?**

త్రివేణీ సంగమంలో అసలు ఏం జరిగిందనే విషయంపై భిన్న కథనాలు విన్పిస్తున్నాయి. గంగ, యమున, సరస్వతి నదులు కలిసే త్రివేణీ సంగమం వద్దకు జనం ఒక్కసారిగా భారీ సంఖ్యలో తరలి వచ్చారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఘాట్‌లో ప్రవేశించేందుకు ఏర్పాటు చేసిన నాలుగు గేట్లలో మూడింటిని మూసేశారని కొందరు చెప్పారు. దీంతో తెరిచి ఉంచిన ఒకే గేటు వద్దకు ప్రజలు పెద్ద ఎత్తున చేరుకున్నారు. స్నానాలు చేసే తొందరలో కొందరు బారికేడ్లను పడదోసి లోపలికి పరుగులు తీశారు. 'తోపులాట జరిగింది. కర్రలతో కట్టిన బారికేడ్ విరిగింది. చాలా మంది చనిపోయారు. అనేక మంది గాయపడ్డారు' అని 60 ఏండ్ల బేరీ దేవి చెప్పారు. ఆచూకీ తెలియకుండా పోయిన వారిలో ఆమె భర్త కూడా ఉన్నారు. తాను ముందుగా ఆస్పత్రికి వెళ్లానని, అక్కడి వారు తనను మార్చురీ వద్దకు పంపారని విలపిస్తూ అన్నారు.

తొక్కిసలాట జరిగిన ప్రదేశానికి సమీపంలోని పిల్లర్ నెంబర్ 147 వద్ద గందరగోళం నెలకొన్నదని మరి కొందరు తెలిపారు. తన తల్లి మృతదేహం కోసం మార్చురీ వద్ద వేచి ఉన్న జయప్రకాష్ సోనీ మాట్లాడుతూ భక్తుల సంఖ్య అకస్మాత్తుగా పెరిగిందని చెప్పారు. 'రాత్రి 1-1.30 గంటల సమయంలో జనం ఇక్కడికి పరుగులు పెడుతూ వచ్చారు.

# నేటి నుంచి పార్లమెంట్

(మొదటి తరువాయి)

రామ్ మేఘ్వాల్, ఎల్.మురుగన్, కాంగ్రెస్ నేతలు జైరామ్ రమేశ్, కె సురేష్, గౌరవ్ గొగోరు, ప్రమోద్ తివారీ, టీఎంసీ ఎంపీలు సుదీప్ బందోపాధ్యాయ, డెరెక్ ఓబ్రెయిన్, డీఎంకే ఎంపీ టిఆర్ బాలు, ఎస్‌పీ ఎంపీ రామ్‌గోపాల్ యాదవ్, సీపీఐ(ఎం) ఎంపీలు కె.రాధాకృష్ణన్, జాన్ బ్రిట్టాస్, జేఎంఎం ఎంపీ మహువా మాంఝీ, ఎన్సీపీ (శరద్ పవార్) ఎంపీ ఫౌజియా ఖాన్, ఆర్ఎస్పీ ఎంపీ ఎన్.కె ప్రేమ్‌చంద్రన్, టీడీపీ ఎంపీలు బీదా మస్తాన్‌రావు, దగ్గుమల్ల ప్రసాదరావు, వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి, జనసేన ఎంపీ బాలశౌరి సహా వివిధ రాజకీయ పార్టీల నేతలు హాజరయ్యారు. ప్రభుత్వం సహకరిస్తే పార్లమెంటు సజావుగా సాగేందుకు ప్రతిపక్షాలు సిద్ధంగా ఉన్నాయని స్పష్టం చేశారు. ఇందుకు ప్రభుత్వం చొరవ చూపాలనీ, ఆర్థిక మందగమనం, ధరల పెరుగుదల, నిరుద్యోగం వంటి అనేక సమస్యలపై చర్చ జరగాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి.

వక్ఫ్ బిల్లును పరిగణనలోకి తీసుకున్న జాయింట్ పార్లమెంటరీ కమిటీ(జేపీసీ) నిబంధనలు పాటించకుండా నివేదికను రూపొందించడాన్ని కూడా ప్రతిపక్షాలు ప్రశ్నిం చాయి. జేపీసీ చైర్మెన్ ఏకపక్షంగా వ్యవహరించారని ఎత్తి చూపాయి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చకు కేటాయించిన రోజుల సంఖ్యపై పార్లమెంటరీ బులెటిన్‌ను ప్రచురించడంపై ప్రతిపక్ష నేతలు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇది బిజినెస్ అడ్వైజరీ కమిటీ(బీఏసీ) ప్రత్యేక హక్కు అని అన్నారు. ప్రభుత్వం పార్లమెంటరీ కమిటీలను రాజకీయం చేసిందనీ, తన మెజారిటీని ఉపయోగించి తన ఎజెండాను ముందుకు తీసుకెళ్లడానికి ప్రయత్నిస్తోందని ప్రతిపక్ష పార్టీలు విమర్శించాయి. ప్రభుత్వం పార్లమెంటరీ ప్యానెల్స్‌లో తన ఎజెండాను అమలు చేస్తోందనీ, బీఏసీ సమావేశాల్లో హౌస్ బిజినెస్‌ను ఖరారు చేసే పార్లమెంటరీ విధానాన్ని నిర్లక్ష్యం చేస్తోందని ప్రతిపక్ష పార్టీలు ఆరోపించాయి. బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం కుంభమేళాను రాజకీయం చేసిందనీ, సామా న్యుడి ప్రాణాలను బలిగొంటు న్నదని విమర్శించాయి. ఈ కార్య క్రమంలో వీఐపీ సంస్కృతితో సామాన్యులకు ఇబ్బందు లను సృష్టిస్తోందని అఖిలపక్ష సమావేశంలో ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మహా కుంభమేళా నిర్వహణలో జరిగిన తొక్కిసలాటపై చర్చించాలని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేయనున్నాయి.

# జీహెచ్‌ఎంసీ కౌన్సిల్ రసాభాస

(మొదటి తరువాయి)

అంతకుముందు మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 2025-26 ఆర్థిక సంవత్సరానికి జీహెచ్‌ఎంసీ బడ్జెట్ ప్రవేశపెట్టారు. అయితే, ఎలాంటి చర్చ లేకుండానే బల్దియా రూ.8,440కోట్ల వార్షిక బడ్జెట్‌ను ఆమోదించారు. చర్చ లేకుండా ఎలా ఆమోదిస్తారంటూ మేయర్ తీరుపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్‌పై కాకుండా కౌన్సిల్ సమావేశం నిర్వహించాలని బీఆర్ఎస్ కార్పొరేటర్లు మొదటి నుంచీ పట్టుబట్టారు. బడ్జెట్ ఆమోదం పూర్తయిన తర్వాత కౌన్సిల్ సమావేశం నిర్వహిద్దామని మేయర్ చెప్పడంతో సమావేశం రసాభాసగా మారింది. బీఆర్ఎస్, బీజేపీ కార్పొరేటర్లు వినూత్న రీతిలో నిరసన తెలిపారు. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి కుంటుపడిందని, ఆరు గ్యారంటీల అమలుపై నిలదీశారు. కాంగ్రెస్ డౌన్‌డౌన్ అంటూ బీఆర్ఎస్ కార్పొరేటర్లు నినాదాలు చేస్తూ మేయర్ పోడియాన్ని చుట్టుముట్టారు. మరోవైపు బీజేపీ కార్పొరేటర్లు భిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. ఈ క్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్పొరేటర్ల మధ్య తోపులాట జరిగింది. బీఆర్ఎస్ కార్పొరేటర్ల వద్ద ఉన్న ఫ్లకార్డులను కాంగ్రెస్ సభ్యులు చించేశారు. మేయర్ మార్షల్స్‌ను పిలిపించి నలుగురు బీఆర్ఎస్ కార్పొరేటర్లను బయటకు పంపించారు. వారిని కౌన్సిల్‌లోకి అనుమతించాలని మిగతా బీఆర్ఎస్ సభ్యులు పట్టుబట్టారు. ప్రశ్నోత్తరాలు నిర్వహించి ప్రజా సమస్యలపై చర్చించాలని డిమాండ్ చేశారు. దాంతో తిరిగి కౌన్సిల్‌లో గందరగోళ పరిస్థితి నెలకొంది. రెండు గంటల్లోనే ఐదుసార్లు కౌన్సిల్ వాయిదా పడింది. అడుగడుగునా మేయర్ ప్రసంగానికి బీఆర్ఎస్ కార్పొరేటర్లు అడ్డుపడటంతో వారిని జీహెచ్‌ఎంసీ సెక్షన్ 89/1 ప్రకారం మార్షల్స్‌తో బయటకు పంపించారు. సభ నుంచి బయటకు వచ్చిన బీఆర్ఎస్ కార్పొరేటర్లు ప్రభుత్వానికి, మేయర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. దాంతో వారిని పోలీసులు అదుపులోకి తీసుకుని మహంకాళీ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఆ తర్వాత కాంగ్రెస్, ఎంఐఎం, బీజేపీ సభ్యులతో కౌన్సిల్ సమావేశాన్ని సాయంత్రం వరకు కొనసాగించారు.

# గగనతలంలో ఘోరం

(మొదటి తరువాయి)

మరికొద్ది క్షణాల్లో రొనాల్డ్ రీగన్ జాతీయ విమానాశ్రయంలో విమానం ల్యాండ్ కానున్న సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఎంతమంది మరణించారనే విషయమై ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. అయితే ఇప్పటివరకు 28మృతదేహాలను వెలికితీసినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన వారి కోసం విమాన శిధిలాలు పడిన పొటొమాక్ నదిలో గాలింపు, సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. స్థానిక కాలమానం ప్రకారం బుధవారం రాత్రి 9గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదం జరిగిన వెంటనే అత్యంత రద్దీగా వుండే రీగన్ విమానాశ్రయంలో విమానాల రాకపోకలను రద్దు చేశారు.

**అంతా 30 సెకన్ల లోనే**

ప్రమాదం జరగడానికి కొద్ది నిముషాల ముందుగా నిడివి తక్కువ గల రన్‌వే పై ల్యాండ్ అవగలరా అని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్లు విమాన పైలట్లను అడిగారు . అందుకు పైలట్లు అంగీకరించడంతో కంట్రోలర్లు విమానం ల్యాండింగ్‌కు అనుమతి ఇచ్చారు. కొత్త రన్‌వేపైకి రావడానికి విమానం సిద్ధమవుతుండగానే హఠాత్తుగా అదే మార్గంలోకి బ్లాక్ హాక్ హెలికాప్టర్ రావడాన్ని కంట్రోలర్లు చూశారు. ఎదురుగా వస్తున్న విమానం మీకు కనబడుతోందా అని వారు ప్రశ్నించారు. వెంటనే మరో రేడియో కాల్‌ను కూడా పంపారు. కానీ ఈలోగానే జరగాల్సిన అనర్ధం జరిగిపోయింది. సెకన్లు కూడా గడవలేదు. రెండు విమానాలు ఆకాశంలో ఢీకొన్నాయి. ఆ సమయంలో విమానం రన్‌వేకు సరిగ్గా 2400 అడుగుల దూరంలో వుంది. అంటే పొటొమాక్ నది మధ్య భాగానికి పైన వుంది. కాగా బ్లాక్ హాక్ హెలికాప్టర్ శిక్షణా హెలికాప్టర్ అని అమెరికా ఆర్మీ ప్రకటించింది. ఆ సమయంలో అందులో ముగ్గురు సైనికులు వున్నారని తెలిపింది.

**అదే మార్గంలోకి హెలికాప్టర్ ఎందుకు వచ్చింది ?**

కాగా ఈ ప్రమాదం పట్ల అధ్యక్షుడు ట్రంప్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అసలు హెలికాప్టర్ ఆ మార్గంలోకి ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. విమానం సరైన దిశలోనే వుంది, కానీ కాస్త అటూ ఇటూగా కూడా కాకుండా సరిగ్గా విమానానికి, హెలికాప్టర్ ఎదురు వెళ్ళినట్లుగా కనిపిస్తోందని అన్నారు. పైగా ఆ సమయంలో ఆకాశమంతా కూడా క్లియర్‌గానే వుందన్నారు. హెలికాప్టర్ పైకి, కిందకు లేదా పక్కకు కూడా మళ్లకుండా సరిగ్గా సూటిగా వచ్చిందని అన్నారు. అయినా విమానం కనిపిస్తోందా అని ట్రాఫిక్ కంట్రోలర్లు ప్రశ్నించడానికి బదులుగా ఏం చేయాలో ఎందుకు చెప్పలేదని ఆయన ప్రశ్నించారు. ఇదంతా చూస్తుంటే ఇది నివారించదగిన ప్రమాదంగా భావించాల్సి వస్తోందని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. తానే స్వయంగా సహాయక చర్యలను పర్యవేక్షిస్తానని ట్రంప్ అధికారులకు చెప్పారు.

# విద్యుత్ సామర్థ్యం పెంపులో మరో ముందడుగు



(మొదటి తరువాయి)

అధికారుల ప్రయత్నాలు ఫలించాయి. హిమాచల్ ప్రభుత్వం బూట్ (బిల్డ్ ఆన్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్) విధానంలో 22 హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్టులపై ప్రతిపాదనలను ఆహ్వానించింది. ఆయా ప్రతిపాదనలపై అధ్యయనం చేసిన రాష్ట్ర విద్యుత్‌శాఖ అధికారుల బృందం 100 మెగావాట్లకు పైబడిన సామర్థ్యం గల ప్రాజెక్టులపై ఆసక్తిని వ్యక్తం చేసింది. ఈ క్రమంలో గురువారం ఢిల్లీలో హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్విందర్‌సింగ్ సఖుతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమావేశమయ్యారు. తెలంగాణ ప్రభుత్వం 400, 120 మెగావాట్ల ప్రాజెక్టులపై ఆసక్తిని వ్యక్తం చేస్తూ ఈ సందర్భంగా అధికారికంగా ఒక లేఖను ఆ రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. ప్రాజెక్ట్ ముసాయిదాను పంపిస్తే ఒప్పందంపై తగిన పరిశీలన చేసిన త్వరితగతిన ఎంవోయూపై సంతకం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందని భటి ఈ సందర్భంగా తెలిపారు. ఈ ప్రాజెక్టుల ద్వారా ఉత్పత్తి అయ్యే హైడ్రోఎలక్ట్రిక్ విద్యుత్‌ను మన రాష్ట్రానికి సరఫరా చేస్తారు. ఫలితంగా ప్రస్తుత రాష్ట్ర అవసరాలు, భవిష్యత్‌లో విద్యుత్ డిమాండ్, సరఫరా సామర్థ్యం పెంచేందుకు మరింత ఉపయోగపడుతుందని సర్కార్ భావిస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం హిమాచల్ ప్రభుత్వం ప్రతిపాదించిన హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టులను దక్కించుకునేందుకు తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. ఈ భేటిలో విద్యుత్ శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియాతో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# శాంతి, అహింసల ఆచరణే అసలైన నివాళి

(మొదటి తరువాయి)

ఆశయాల సాధనలో ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొనాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి,డీజీపీ జితేందర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్, బీసీ కమిషన్ చైర్మెన్ నిరంజన్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీపై పరువు నష్టం కేసు

(మొదటి తరువాయి)

ఎమ్మెల్యేల ప్రత్యేక కోర్టులో గురువారం ఈ కేసు విచారణ జరగాల్సి ఉంది. అయితే రాహుల్‌గాంధీ తరపు న్యాయవాది అస్వస్థతకు గురికావడంతో విచారణను ప్రత్యేక జడ్జి శుభం వర్మ వాయిదా వేశారు. 'రాహుల్ గాంధీ న్యాయవాది కాశీ ప్రసాద్ శుక్లా అస్వస్థతతో ఉన్నారని, కోర్టు విచారణకు హాజరు కాలేకపోతున్నారని మెడికల్ సర్టిఫికేట్ సమర్పించారు. దీనికి స్పందించిన న్యాయమూర్తి విచారణకు కొత్త తేదీని నిర్ణయించారు' అని బిజెపి నాయకుడు విజరు మిశ్రా తరపు న్యాయవాది సంతోష్ కుమార్ పాండే తెలిపారు. హనుమాన్‌గంజ్‌కు చెందిన బీజేపీ నాయకుడు విజరు మిశ్రా ఈ కేసు వేసిన సంగతి తెలిసిందే. 2018 కర్నాటక అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో రాహుల్ చేసిన వ్యాఖ్యలపై ఈ పరువు నష్టం కేసు వేశారు. 2023 డిసెంబర్‌లో రాహుల్ గాంధీపై అరెస్టు వారెంట్ జారీ చేశారు. అయితే గత ఏడాది ఫిబ్రవరిలో రాహుల్ లొంగిపోవడంతో కోర్టు అతనికి బెయిల్ మంజూరు చేసింది.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపు కాల్




(మొదటి తరువాయి)

బెదిరించిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తి ఎయిర్‌పోర్టును పేల్చి వేస్తామని బెదిరింపు కాల్ చేశాడు. దాంతో పోలీసు అధికారులు ఎయిర్‌పోర్టులోని అన్ని ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అక్కడ ఎలాంటి పేలుడు పదార్థాలు లభ్యం కాకపోవడంతో ఫేక్ కాల్‌గా పోలీసులు నిర్ధారించారు. ఫేక్ కాల్ ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిజామాబాద్ జిల్లాకు చెందిన ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. అతను కొంతకాలంగా మతిస్థిమితం లేకుండా తిరుగుతున్నాడని గుర్తించారు. అనంతరం నిందితుడిని వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## సంపాదకీయం

# కాసుల గలగలలే వృద్ధికి ఉద్దీపన

కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఈ శనివారం 2025%-%26 ఆర్థిక సంవత్సరానికి కొత్త బడ్జెట్ పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నారు. గత కొన్నేళ్లుగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలన్నీ ఏదో ఒక రకమైన సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నప్పటికీ మన ఆర్థిక వ్యవస్థ మాత్రం స్థిరమైన వృద్ధిని నమోదు చేస్తోంది. ఈ వృద్ధిని నిలబెట్టుకుంటూ దాని ఫలాలు అందరికీ అందేలా చేయడం ఆర్థికమంత్రికి కత్తిమీద సాముగానే భావించాలి. గత కొన్నేళ్లుగా ఉన్న సానుకూలతలు కొంతమేరకు క్షీణించి ప్రతికూలతలు పెరిగిన నేపథ్యంలో ఈ ఏడాది బడ్జెట్ ఎలా ఉండబోతోంది అన్న ఉత్కంఠ ప్రతీ ఒక్కరిలోనూ ఉంది. ప్రస్తుత వాతావరణంలో బడ్జెట్ రూపకల్పన విషయంలో ఆర్థికమంత్రి ముందు సానుకూలతలెంతగా ఉన్నాయో సవాళ్లు కూడా అంతగానే ఉన్నాయి.ప్రపంచంలోని ఇతర ఆర్థిక వ్యవస్థలతో పోల్చితే మన దేశంలో వృద్ధిరేటు ప్రోత్సాహకరంగా ఉండడం తొలి సానుకూలాంశం. ప్రస్తుత ప్రతికూలతల కారణంగా ఈ ఏడాది ఆశించిన స్థాయిలో 7 శాతం వృద్ధిరేటు సాధించడం కొంచెం కష్టంగానే కనిపిస్తున్నప్పటికీ 6.5 శాతం వృద్ధి నమోదవుతుందని ఖాయంగానే చెప్పవచ్చు. రుతుపవనాలు సానుకూలంగా ఉన్నందువల్ల గ్రామీణ వినియోగం పెరిగింది. సేవల రంగం కూడా మంచి వృద్ధిని కొనసాగిస్తోంది. ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్స్ వంటి అధిక విలువ గల వస్తువుల ఎగుమతులు కూడా ప్రోత్సాహకరంగానే ఉన్నాయి. సీజన్లవారీగా ఏర్పడే పరిణామాల్లో భాగంగా ఆహార వస్తువుల ధరలు అధికంగానే ఉన్నప్పటికీ సాధారణ ద్రవ్యోల్బణం మాత్రం ఆర్‌బీఐకి ప్రభుత్వం నిర్దేశించిన 4 శాతం పరిధికి సమీపంలోనే ఉంది. దేశంలో పొదుపు రేటు 30 శాతంగా ఉంది. జీడీపీలో రుణాల నిష్పత్తి కూడా అదుపులోనే ఉంది. పన్ను వసూళ్లు కూడా అత్యంత సానుకూలంగా ఉన్నాయి. నవంబరు నాటికే బడ్జెట్‌లో నిర్దేశించిన లక్ష్యంలో 60 శాతం మేరకు పన్ను వసూళ్లుండడం ఆదాయపు పన్ను, జీఎస్‌టీల్లో మంచి వృద్ధి నమోదవుతోందనేందుకు సంకేతం. ప్రజల్లో కూడా నిజాయతీగా పన్నులు చెల్లించే వైఖరి పెరిగింది. అందుకే గత రెండు మూడేళ్లుగా బడ్జెట్ లక్ష్యాన్ని మించి పన్నులు వసూలవుతున్నాయి. సమాంతరంగా ఆర్థికమంత్రి ముందు కొన్ని పెను సవాళ్లు కూడా ఉన్నాయి. అధిక విలువ గల వస్తువుల ఎగుమతులు పెరిగినా, స్థూల ఎగుమతులు మాత్రం గణనీయంగా తగ్గాయి. ఫలితంగా దేశంలో పారిశ్రామికోత్పత్తి తగ్గింది. ప్రపంచ దేశాల్లో డిమాండు తగ్గడంతో గత ఏడాది 3.0 శాతం ఉన్న ఎగుమతుల వృద్ధిరేటు ఈ ఏడాది 2.8 శాతానికి క్షీణించింది. వారం రోజుల క్రితం గద్దెనెక్కిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆత్మరక్షణ చర్యలకు దిగుతున్నారు. తమ దేశంతో వాణిజ్య మిగులు ఉన్న దేశాల నుంచి దిగుమతులు అదుపు చేయడానికి ఆయన సిద్ధమవుతున్నారు. ఆ జాబితాలో చైనాతో పాటు మన దేశం కూడా ఉంది. ఈ వ్యత్యాసాన్ని సరిదిద్దుతామని మన దేశం హామీ ఇచ్చినందువల్ల అందుకు అనుగుణంగా జరిగే సర్దుబాట్లలో అమెరికాకు ఎగుమతులు తగ్గవచ్చు. చైనా దిగుమతులపై అమెరికా ఆంక్షలు విధించినట్టయితే ఆ వస్తువులన్నింటినీ మన దేశంలో డంప్ చేయడానికి చైనా ప్రయత్నించవచ్చు. ఈ కారణంగా ఒక పక్క అమెరికాతో వాణిజ్య బంధాన్ని దృష్టిలో ఉంచుకుని సుంకాల్లో సర్దుబాటు చేసుకుంటూనే, చైనా డంపింగ్‌ను అడ్డుకునేందుకు కూడా చర్యలు చేపట్టాలి. ఇతర ప్రతికూలతల విషయానికి వస్తే బ్యాంకింగ్ రంగంలో డిపాజిట్, రుణ వృద్ధిరేటు తగ్గింది. ఈక్విటీల్లో విదేశీ పెట్టుబడులు నిరంతరం తరలిపోతూ ఉండడం వల్ల స్టాక్‌మార్కెట్ తీవ్ర ఆటుపోట్లు ఎదుర్కొంటోంది. ప్రభుత్వ పెట్టుబడులు కూడా గతంతో పోల్చితే తగ్గాయి. 2023%-%24 సంవత్సరంలో రూ.10 లక్షల కోట్లు లక్ష్యంగా పెట్టుకుంటే 7%-%8 లక్షల కోట్లు మాత్రమే ప్రభుత్వం ఖర్చు చేయగలిగింది. అలాగే 2024%-%25 సంవత్సరంలో రూ.11 లక్షల కోట్లు లక్ష్యం అయితే చివరి లెక్క ఎంత తేలుతుందో వేచి చూడాలి. స్థూల దేశీయ పెట్టుబడుల (జీసీఎఫ్) వృద్ధిరేటు కూడా గణనీయంగా తగ్గింది. ఉదాహరణకి 8 శాతం వృద్ధిరేటు రావాలంటే జీసీఎఫ్ 40 నుంచి 50 శాతం ఉండాలి. గత ఏడాది జీసీఎఫ్ వృద్ధిరేటు 49 శాతం ఉంటే ఈ ఏడాది ఇప్పటివరకు 5.4 శాతం మాత్రమే ఉంది. నగరజీవులపై ద్రవ్యోల్బణ ప్రభావం, పన్ను భారం కారణంగా వారు చేసే వ్యయాలు గణనీయంగా తగ్గాయి. ఈ అంశాలన్నింటినీ దృష్టిలో ఉంచుకుని ఆర్థిక మంత్రి కొత్త బడ్జెట్‌లో పట్టణ వినియోగాన్ని పెంచడంపై ప్రప్రథమంగా దృష్టి సారించవచ్చు. ఎగుమతులు తగ్గిన నేపథ్యంలో దేశీయ వినియోగాన్ని పెంచడం అత్యంత అవసరం. వినియోగం పెరగాలంటే ప్రజల చేతిలో ఖర్చు చేయడానికి అవసరమైన వనరులు పుష్కలంగా ఉండాలి. ఇందుకోసం సగటు మనిషికి కొంత ఊరట కల్పించే చర్యలకు ఆర్థికమంత్రి పెద్దపీట వేయవచ్చు. ఇందులో భాగంగా ఆదాయపు పన్ను (ఐటీ) శ్లాబ్‌లలో కొన్ని సర్దుబాట్లు చేసే ఆస్కారం ఉంది. ప్రస్తుతం ఉన్న శ్లాబ్‌లకు అదనంగా మరో శ్లాబ్ పెట్టే ఆస్కారం ఉన్నదని వినిపిస్తోంది. ప్రస్తుతం 20 లక్షలు దాటితే తదుపరి శ్లాబ్ 30 లక్షలుగా ఉంది. ఈ రెండింటికీ మధ్య 25 శాతం శ్లాబ్ ఒకటి ప్రవేశపెట్టవచ్చు. దీనికి తోడు స్టాండర్డ్ డిడక్షన్స్ కూడా పెంచవచ్చు. అలాగే అన్ని రకాల బీమా పాలసీలపై మినహాయింపు పరిమితులు పెంచాలని దీర్ఘకాలికంగా డిమాండు చేస్తున్నారు. ఈ బడ్జెట్‌లో ఇందుకు కూడా చర్యలు తీసుకునే ఆస్కారం ఉంది. అలాగే బీమాపై జీఎస్‌టీ రేటు తగ్గించాలనే డిమాండు కొన్నేళ్లుగా వస్తోంది. దీనికి కేంద్రం సానుకూలంగానే ఉన్నా రాష్ట్రాల నుంచి వస్తున్న వ్యతిరేకతల కారణంగా ఈ ప్రతిపాదన జీఎస్‌టీ కౌన్సిల్ వరకు వెళ్లి వాపసు వస్తోంది. ఈ ఏడాది బడ్జెట్‌లో దానిపై ఒక విధాన నిర్ణయం ప్రకటించవచ్చు. ఈ చర్యలతో ప్రజల చేతిలో ఖర్చు చేయదగిన నగదు నిల్వ పెరుగుతుంది అలాగే ప్రస్తుతం ఈక్విటీ మార్కెట్లలో ఆటుపోట్లను దీటుగా ఎదుర్కొనే లక్ష్యంతో ఈక్విటీ మార్కెట్ పెట్టుబడులపై దీర్ఘకాలిక లాభాల పన్ను (ఎల్‌టీసీజీ), సెక్యూరిటీ లావాదేవీల పన్ను (ఎస్‌టీటీ) తగ్గించవచ్చు. కొవిడ్ అనంతర కాలంలో దేశీయంగా రిటైల్ ఇన్వెస్టర్ల సంఖ్య పెరిగింది. విదేశీ పెట్టుబడులు తరలిపోతున్నప్పటికీ మార్కెట్ నిలదొక్కుకోవడానికి ఇది సహాయకారి అయింది. అందువల్ల వీరిని ప్రోత్సహించే చర్యలు బడ్జెట్‌లో తీసుకోవడం తప్పనిసరి.

# దేశ ఖనిజ భవిష్యత్తుకు 'సప్తపది'

గనులు, ఖనిజాలు దేశ సంపద సృష్టికి మూలం. వేలాది సంవత్సరాలుగా భారతదేశ ఆర్థికాభివృద్ధి, ప్రజల సంక్షేమం, దేశ భద్రతల్లో ఖనిజాల పాత్ర అత్యంత కీలకం. ప్రఖ్యాత తత్వవేత్త, రాజనీతిజ్ఞుడు, ఆర్థికవేత్త అయిన చాణక్యుడు కూడా తన అర్థశాస్త్రంలో దేశాభివృద్ధిలో ఖనిజాలు, గనుల పాత్ర ఎంత కీలకమో వివరించారు. 2500 ఏళ్ల క్రితం రాజస్థాన్‌లోని జావర్‌లో జింక్ మైనింగ్ జరిగిందని చారిత్రక ఆధారాలున్నాయి. కోహినూర్ వంటి విలువైన వజ్రాలు మన గనుల తవ్వకాల సందర్భంగా బయటపడ్డవే. భారతదేశంలో స్వాతంత్ర్యానంతరం ఖనిజ సంపదపై ప్రత్యేకమైన దృష్టి సారించలేదు. కానీ గత పదేళ్లుగా ఈ రంగానికి పునరుత్తేజం కల్పించేందుకు వివిధ చర్యలు చేపట్టాం. గనుల వేలంలో పారదర్శకతను తీసుకువచ్చి 440కు పైగా బ్లాక్స్‌ను వేలం వేశాం. దీని వల్ల దాదాపు రూ.2.7 లక్షల కోట్ల లబ్ధి రాష్ట్రాలకు చేకూరింది. నేషనల్ మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ ట్రస్ట్ (%చీవీజు%) ద్వారా రూ.6వేల కోట్లు జమ అయ్యాయి. డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ ( లో లక్ష కోట్లకు పైగా నిధులు జమ అయ్యాయి. అదే సమయంలో, ప్రపంచవ్యాప్తంగా మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో, కీలకమైన ఖనిజాలు (క్రిటికల్ మినరల్స్) దేశ భద్రతలోనూ కీలకపాత్ర పోషించనున్నాయి. ఈ సందర్భంలో మన స్వాతంత్ర్యానికి వందేళ్లు పూర్తయ్యేనాటికి అంటే 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణం జరగాలనేది ప్రధానమంత్రి మోదీ ఉక్కు సంకల్పం. ఇందుకోసం 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్' నినాదంతో అభివృద్ధి, సంక్షేమంతో పాటుగా భద్రమైన దేశ భవిష్యత్తుకు సమ ప్రాధాన్యతనిస్తోంది. క్రిటికల్ మినరల్ రంగంలో ప్రపంచ దేశాలతో పోటీపడుతూ, ఈ రంగంలో దేశ భవిష్యత్తును నిర్దేశించేందుకు 'నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్'ను ప్రారంభించింది. వికసిత భారత లక్ష్యాలను చేరుకోవడంలో నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ అత్యంత కీలకం. దేశ సుస్థిరాభివృద్ధితో పాటు, రవాణా, వ్యవసాయం, వైద్యం, ఇంధన భద్రత, సాంకేతిక పురోగతి, టెలికమ్యూనికేషన్స్, క్లీన్ ఎనర్జీ, తయారీ రంగంలో అడ్వాన్స్‌మెంట్, రక్షణ తదితర రంగాలకు క్రిటికల్ మినరల్స్ తగినంతగా పెంచుకోవాల్సిన అవసరం ఉంది. మరీ ముఖ్యంగా ప్రపంచదేశాలన్నీ క్లీన్ ఎనర్జీ వైపు, ఆధునిక సాంకేతికత వైపు అడుగులు వేస్తున్న తరుణంలో క్రిటికల్ మినరల్స్ ఒక 'న్యూ ఆయిల్' (ప్రత్యామ్నాయం)గా కనబడుతున్నాయి. లిథియం, కోబాల్ట్, నికెల్ వంటివి ఎలక్ట్రిక్ వాహనాల్లో, పునరుత్పాదక విద్యుత్ వ్యవస్థలో, సెమీకండక్టర్స్‌లో కీలకం. అదే ఫాస్పేట్, పొటాష్, గ్లకొనైట్ మొదలైనవి వ్యవసాయ రంగానికి అవసరం. టైటానియం, బెరీలియం వంటి ఖనిజాలు వైమానిక రంగం, రక్షణ రంగంలో చాలా కీలకం. ఇలా క్రిటికల్ మినరల్స్.. దేశ భద్రత, ఇంధన భద్రత, ఆహార భద్రత,



ఆర్థికాభివృద్ధిలో అత్యంత ప్రముఖమైన పాత్ర పోషించనున్నాయి. భారతదేశం క్రిటికల్ మినరల్స్ కోసం పెద్దమొత్తంలో దిగుమతులపై ఆధారపడుతోంది. దీన్ని తగ్గించుకుని, ఈ రంగంలో స్వయం సమృద్ధి సాధించేందుకు, దేశీయంగా ఉత్పత్తిని పెంచడం, విదేశాల్లో క్రిటికల్ మినరల్స్ గనులను తీసుకుని అక్కడి నుంచి ఉత్పత్తిని పెంచుకోవడం వంటివి చాలా అవసరం. అందుకే 24 క్రిటికల్ మినరల్స్ జాబితాను నిర్దేశించుకుని, దేశీయంగా వెలికితీత, విదేశాల్లోని గనుల నుంచి సేకరణ, రీసైక్లింగ్ తదితర అంశాలను దృష్టిలో ఉంచుకుని, వ్యూహాత్మకంగా 'సప్తపది' నినాదంతో మోదీ ప్రభుత్వం ముందుకెళ్తోంది. ఇందులోని పలు అంశాలపై ఇప్పటికే పనిచేస్తున్నప్పటికీ, ఈ వేగాన్ని టాప్ గేర్‌లో ముందుకు తీసుకెళ్లేందుకు ఏడు అంశాలను నిర్దేశించుకుని పని మొదలుపెట్టనుంది. ఈ సప్తపదిలో మొదటిది- దేశీయంగా క్రిటికల్ మినరల్స్ ఉత్పత్తిని పెంచడం. దిగుమతులను తగ్గించుకునేందుకు ఇదొక కీలకమైన ప్రక్రియ. భారతదేశంలోనూ గణనీయమైన ఖనిజ సంపద ఉంది. దీన్ని వెలికి తీసి వినియోగంలోకి తీసుకొచ్చేందుకు జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (%+ూ×%) ఎక్స్‌ప్లోరేషన్ ప్రయత్నాలను వేగవంతం చేసింది. 2020--21లో GSI చేతిలో 65 ప్రాజెక్టులు మాత్రమే ఉంటే, 2025%-%-26 నాటికి 227 ప్రాజెక్టుల్లో ఎక్స్‌ప్లోరేషన్ పనులు చేపట్టింది. దీంతోపాటుగా %చీవీజు% ద్వారా ప్రైవేటు ఏజెన్సీలకు కూడా ఐదు విడతల క్రిటికల్ మినరల్స్ గనులను వేలం విషయంలోనూ ఊహించని స్పందన కనిపించింది. 10 రాష్ట్రాల్లోని 23 క్రిటికల్ మినరల్ బ్లాక్స్ కేటాయింపులు పూర్తయ్యాయి. ఇలా దేశీయంగా క్రిటికల్ మినరల్స్ ఉత్పత్తికి బాటలు పడటం, మన వనరులను వెలికితీయడంతోపాటుగా గ్లోబల్ సప్లయ్ చైన్స్‌పై ఆధారపడాల్సిన అవసరాన్ని తగ్గిస్తాయి. రెండో కీలకమైన అడుగు- విదేశాల్లోని కీలకమైన ఖనిజాల గనుల్లో నుంచి క్రిటికల్ మినరల్స్‌ను సేకరించడం. భారతదేశంలో లిథియం, నికెల్, కోబాల్ట్ మొదలైన కొన్ని మినరల్స్ లభ్యత తక్కువగా ఉంది. అందుకోసం ఈ ఖనిజాల లభ్యత ఎక్కువగా ఉన్న దేశాలతో ఒప్పందాలు చేసుకుని అక్కడినుంచి వీటిని సేకరించేందుకు 'కాబిల్' (ఖనిజ్ బిదేశ్ ఇండియా లిమిటెడ్) అనే ప్రభుత్వ రంగ సంస్థ 2019లో ఏర్పాటు చేసింది. దీని ద్వారా ఇప్పటికే అర్జెంటీనాతో పాటుగా వివిధ దేశాలతో ఆ దేశాల్లోని ఖనిజాల సేకరణకు ఒప్పందాలు చేసుకుని ముందడుగు కూడా వేశాం. అర్జెంటీనాలో 15,500 హెక్టార్ల పరిధిలో 5 లిథియం బ్లాక్స్‌లో ఎక్స్‌ప్లోరేషన్ ఒప్పందం జరిగింది. ఇతర దేశాల్లోనూ ఇదే విధంగా క్రిటికల్ మినరల్ బ్లాక్స్‌ను చేజిక్కించుకునేందుకు ప్రత్యేక వ్యూహంతో ముందుకెళ్తున్నాం. ఇందులో ప్రైవేటు సంస్థల సహకారం చాలా కీలకం. అందుకే ఆయా సంస్థలకు కూడా పెద్దపీట వేస్తున్నాం. మూడోది - క్రిటికల్ మినరల్స్‌ను దేశీయంగా ఉత్పత్తి చేయడమూ, విదేశాల నుంచి సేకరించడమూ ఒక ఎత్తయితే.. వినియోగం పూర్తయిన వాటిని రీసైక్లింగ్ (శుద్ధి చేసిన తర్వాత పునర్వినియోగం) చేయడం మరో కీలకమైన అంశం. రీసైక్లింగ్ పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుంది, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరుకునే దిశగా చేస్తున్న ప్రయత్నాలను మరో అడుగు ముందుకు తీసుకెళ్లినట్లవుతుంది. నాలుగోది - క్రిటికల్ మినరల్స్ వినియోగానికి సంబంధించి దేశీయంగా మార్కెట్ నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయడం. దీనికి సంబంధించిన పెట్టుబడులను ఆహ్వానిస్తూ పోటీ తత్వాన్ని పెంచేందుకు %చీజవీవీ% దోహదపడుతుంది దీంతోపాటుగా క్రిటికల్ మినరల్స్ ప్రాసెసింగ్, రీసైక్లింగ్‌పై విస్తృతంగా పరిశోధనలు జరపడంతోపాటుగా సాంకేతికత పురోగతి కోసం 2031 నాటికి మూడు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లు ఏర్పాటుచేయడం క్రిటికల్ మినరల్ మిషన్‌లో ఐదవది. ఈ మిషన్‌ను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లడంలో నిపుణత కలిగిన మానవ వనరుల అభివృద్ధి చేస్తాం. ఇంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన నిధుల విషయంలోనూ కేంద్ర ప్రభుత్వం పూర్తి స్పష్టతతో ఉంది. మొత్తం 16,300 కోట్లను కేంద్ర ప్రభుత్వం వెచ్చించనుంది. ఇది కాకుండా ప్రైవేటు రంగం, ప్రభుత్వ రంగ సంస్థలను భాగస్వాములు చేస్తూ వారి ద్వారా మరో రూ.18 వేల కోట్ల పెట్టుబడులు వచ్చేలా ప్రయత్నాలు చేస్తున్నాం. ఇది కాకుండా క్రిటికల్ మినరల్స్‌ను తీసుకొచ్చేందుకు జాతీయ, అంతర్జాతీయ సంస్థల నుంచి ఫండింగ్, ఫైనాన్సింగ్, ఇన్సెంటివ్స్ (టాక్స్ క్రెడిట్, సాఫ్ట్ లోన్స్ వంటి వాటి ద్వారా క్రిటికల్ మినరల్స్ ఉత్పత్తికి ప్రోత్సాహం కల్పించడం) వ్యవస్థను కూడా అభివృద్ధి చేస్తాం.

# మన డేటా ప్రభుత్వం చేతుల్లో క్షేమమేనా?

బ్రిటిష్ గణిత శాస్త్రజ్ఞుడు క్లైవ్ హమ్‌బీ 2006లో "డేటా కొత్త చమురు" అనే ప్రసిద్ధ వ్యాఖ్య చేశారు. ఆ మాట ఇప్పటికీ నిజమే. ఈ డిజిటల్ యుగంలో డేటాకు గల శక్తి, ఆర్థిక విలువ ఏమిటో క్రమంగా అందరికీ అర్థమవుతున్నది. సామాజిక సంక్షేమం, ఆరోగ్యం, బ్యాంకింగ్, వాణిజ్యం, వినోదం తదితర రంగాలలో డేటా కీలక పాత్ర పోషిస్తున్నది. అయితే సేవల పేరుతో ప్రభుత్వాలు, కంపెనీలు ప్రజల అనుమతి లేకుండానే వారి సమాచారాన్ని సేకరిస్తున్నాయి. పాశ్చాత్య దేశాల్లోలా భారత్‌లో డేటా దుర్వినియోగాన్ని నివారించే బలమైన చట్టాలు లేవు. ఈ లోటును పూడ్చేందుకు, పౌర సమాజం డిమాండ్‌కు తలొగ్గి, కేంద్ర ప్రభుత్వం 2023లో డిజిటల్ వ్యక్తిగత డేటా రక్షణ చట్టాన్ని (డీపీడీపీ చట్టం) తీసుకొచ్చింది. ఈ చట్టం 2023 ఆగస్టు 11న పార్లమెంటు ఆమోదం పొందింది. 2025 జనవరి 3న సాంకేతిక %-% సమాచార మంత్రిత్వ శాఖ 'ది డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ (డీపీడీపీ) రూల్స్ - 2025' పేరుతో నియమావళిని విడుదల చేసింది. ఈ నియమాలపై ప్రజలు తమ అభిప్రాయాలను ఫిబ్రవరి 18 లోపల తెలియజేయవచ్చు. అయితే ఈ డిజిటల్ వ్యక్తిగత డేటా రక్షణ నియమాలను చదివినప్పుడు అవి కావాలనే ఉద్దేశపూర్వకంగా అస్పష్టంగా ఉన్నాయి అనిపిస్తుంది. ఇది అనేక అనుమానాలకు దారి తీస్తోంది. నిజానికి డీపీడీపీ మూల చట్టంలోనే ఈ ఉద్దేశపూర్వక అస్పష్టత కనిపిస్తుంది. అందులో "కేంద్ర ప్రభుత్వం నిర్ణయించవచ్చు" వంటి పదజాలం తరచుగా వాడారు. చట్టంలో ఉన్న ఈ అస్పష్టత నియమావళి రూపొందాక తొలగుతుందని ఆశిస్తే%-% ఇప్పుడు అలా జరగలేదు. డీపీడీపీ నియమాలు ముఖ్యమైన విధాన



నిర్ణయాలను పార్లమెంట్ నుంచి ప్రభుత్వానికి బదిలీ చేస్తాయి. వేగంగా మారుతున్న డిజిటల్ ప్రపంచంలో ఈ సౌలభ్యం అవసరమని ప్రభుత్వం సమర్థించుకుంటున్నది. కేసు వారీగా నిర్ణయాలను తీసుకోవడానికి ఇది అనుకూలమని చెబుతోంది. డీపీడీపీ చట్టంలోని సెక్షన్ 36, రూల్ 22తో అనుసంధానించి చదివితే ఈ నియమం తాలూకు సౌలభ్యం స్పష్టంగా కనిపిస్తుంది. దీని ప్రకారం ప్రభుత్వం సందర్భాన్ని అనుసరించి వేర్వేరు విధాలుగా నియమాలను అమలు చేయవచ్చు. కానీ దీనివల్ల సమానత్వ భావనకు విఘాతం కలగడమే గాక, ఇది అన్యాయమైన వ్యవహారాలకు దారితీసే అవకాశాలు కూడా ఉన్నాయి. డీపీడీపీ చట్టాన్ని అనుసరించి%-% కేంద్ర ప్రభుత్వం ప్రజల వ్యక్తిగత డేటాను సేకరించగల అధికారాన్ని పొందింది. సెక్షన్ 36, రూల్ 22 ప్రకారం ప్రభుత్వం 'జాతీయ భద్రత', 'దేశ సమగ్రత', 'ప్రజా ప్రయోజనాలు' వంటి కారణాలను చూపి ప్రజల సమాచారాన్ని సేకరించవచ్చు. సరిగా నిర్వచించకుండా 'జాతీయ భద్రత' వంటి పదాలను ఉపయోగించడం వల్ల, ఈ నిబంధనను సాకుగా చూపి పౌరుల అనుమతి లేకుండానే వారి వ్యక్తిగత డేటా సేకరణకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయగలదు. పైగా ఇలా సేకరించమని ఇచ్చే ఆదేశాలను గోప్యంగా ఉంచే హక్కు కూడా ప్రభుత్వానికి ఉంది. దీని వల్ల పౌరులకు తమ డేటా ఎలా వాడబడుతుందో తెలిసే అవకాశం ఉండదు. ఈ సూత్రం ప్రజల గోప్యతపై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతుంది. ఎందుకంటే ప్రభుత్వం పెద్ద మొత్తంలో డేటాను సేకరిస్తూ, సామూహిక నిఘా కార్యక్రమాలను అమలు చేయగలదు. ఈ నిబంధనల కారణంగా సంక్షేమ పథకాల అమలులో కూడా పౌరుల డేటా సేకరణ తప్పనిసరి అవుతోంది. ఇది పౌరుల వ్యక్తిగత గోప్యత హక్కులపై ప్రమాదాన్ని కలిగిస్తుంది. ఇలా గోప్యతను ఉల్లంఘించే నిబంధనలు సుప్రీం కోర్టు గతంలో వెలువరించిన కె.ఎస్. పుట్టస్వామి తీర్పు (2018) స్ఫూర్తికి విరుద్ధం. డీపీడీపీ చట్టం, నియమాల ప్రకారం చట్ట ఉల్లంఘనలపై ప్రజల ఫిర్యాదులను పరిష్కరించేందుకు, డేటా రక్షణను పర్యవేక్షించేందుకు 'డేటా ప్రొటెక్షన్ బోర్డు' ఏర్పాటు చెయ్యాలి. అయితే, బోర్డు సభ్యుల నియామక ప్రక్రియలో స్వతంత్ర పర్యవేక్షణ యంత్రాగం ఏదీ లేదు. ఈ నియామక ప్రక్రియ పూర్తిగా కేంద్ర ప్రభుత్వ అధికారుల ఆధీనంలో ఉంటుంది. అలాగే బోర్డు పూర్తిగా కేంద్ర ప్రభుత్వ 'ఎలక్ట్రానిక్స్ %-% ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ' ఆధీనంలో పనిచేయడం కూడా బోర్డు స్వతంత్రతపై సందేహాన్ని రేకెత్తిస్తుంది.

# సంచలన తీర్పు ఇచ్చిన సుప్రీం కోర్టు..

## వివాహేతర సంబంధం ద్వారా పిల్లలను కంటే..?





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

**హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ**
అక్రమ సంబంధం కారణంగా జన్మించిన పిల్లలకు ఎవరు తండ్రిగా ఉండాలి..? ఎవరు బాధ్యత వహించాలి..? అనేదానిపై సుప్రీం కోర్టు కీలక తీర్పు ఇచ్చింది. భారత సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పు ప్రకారం.. ఒక పురుషుడు (భర్త), ఒక స్త్రీ (భార్య) వివాహ బంధంలో ఉన్నప్పుడు.. వారు పరస్పరం కలిసి గడిపే పరిస్థితిలో ఉన్నప్పుడు.. భార్య ఇతర వ్యక్తితో అక్రమ సంబంధం కలిగి ఉన్నదని పేర్కొన్నా.. ఆ పిల్లవాడిని భర్త కుమారుడిగానే గుర్తించాలి. జస్టిస్ సూర్యకాంత్, ఉజ్జల్ భుయాన్ నేతృత్వంలోని ధర్మాసనం తెలిపిన విధంగా.. భారతీయ సాక్ష్యాధికార చట్టంలోని సెక్షన్ 112 ప్రకారం.. వివాహ సమయంలో జన్మించిన పిల్లవాడిని భర్త కుమారుడిగా గుర్తించే అవకాశం ఉంటుంది. పిల్లవాడి తండ్రిత్వాన్ని నిర్ధారించడానికి DNA పరీక్షను కోర్టులు ప్రతిసారీ ఆదేశించకూడదు అని తీర్పులో స్పష్టం చేశారు. DNA పరీక్ష అనేది వ్యక్తిగత గోప్యతను భంగపరిచే అవకాశం ఉన్నందున.. కోర్టులు అది అవసరమని నిరూపించే పరిస్థితులలో మాత్రమే ఆదేశించాలి. DNA పరీక్ష వ్యక్తిగత గోప్యతను భంగపరిచే అవకాశం ఉందని.. ఇది ఒక వ్యక్తి ప్రతిష్ట, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపవచ్చని కోర్టు అభిప్రాయపడింది. అక్రమ సంబంధ ఆరోపణలపై DNA పరీక్షలు చేయించడం ద్వారా వ్యక్తుల సామాజిక జీవితానికి హాని కలుగుతుందని కోర్టు పేర్కొంది. ముఖ్యంగా ఈ తీర్పులో ఏం చెప్పారంటే.. భార్య అక్రమంగా వేరొకరితో పిల్లలను కంటే.. ఆ పిల్లలకు చట్టబద్ధంగా ఆమె భర్తే తండ్రి అవుతారని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది.

# సిద్దిపేట జిల్లాలో జాతరలకు వేళాయె ..

# వేలాదిగా తరలి రానున్న భక్తులు..!!







తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

-మాఘ అమావాస్య సందర్భంగా ఆలయాల ముస్తాబు
-సిద్ధిపేట జిల్లాలో నాలుగు చోట్ల ముఖ్య జాతరలు
-మెదక్జిల్లాలోని ఏడుపాయలలో పవిత్ర స్నానాలు

**సిద్ధిపేట ప్రజా స్వేచ్ఛ**
సిద్ధిపేట జిల్లాలోని పలు పుణ్యక్షేత్రాలు జాతరలకు సిద్ధమయ్యాయి. ఈ నెల 29న మాఘ అమావాస్యను పురస్కరించుకొని రెండు చోట్ల జాతర జరుగుతుండగా మరో రెండు క్షేత్రాల్లో నాలుగు రోజుల పాటు జాతర ఉత్సవాలు కొనసాగుతాయి. సిద్ధిపేట మండలం పుల్లూరు బండపై వెలిసిన లక్ష్మీ నరసింహస్వామికి కోరిన కోర్కెలు తీర్చే దేవుడిగా పేరుంది. ఏటా మాఘ అమావాస్య నుంచి ఐదు రోజుల పాటు జాతర నిర్వహిస్తారు.

ఈసారి జనవరి 29 నుంచి 31 వరకు జరిగే జాతరకు వేల సంఖ్యలో భక్తులు హాజరుకానున్నారు. మొదటి రోజు భక్తులు పుణ్య స్నానాలు చేసి స్వామివారిని దర్శించుకుంటారు. రెండోరోజు గోపాల కాల్వలు, మూడో రోజు స్వామి వారి కల్యాణ క్రతువు, తర్వాత చక్రతీర్థం నిర్వహించి జాతరను ముగిస్తారు. ఇక్కడ ఎప్పటికి ఎండిపోని నీటి గుండం ఉంది. ఈ గుండంలోని నీటిని తీసుకెళ్లి పంటపొలాల్లో చల్లితే దిగుబడి బాగా వస్తుందని భక్తులు నమ్ముతారు.

### సింగరాయ గుట్ట జాతర

కోహెడ మండలం కూరెల్ల గ్రామ పరిధిలోని గుట్టపై సింగరాయ జాతర జరుగుతుంది. ఇక్కడ లక్ష్మీ నరసింహస్వామి స్వయంభుగా వెలిశారు. ఇక్కడ శాఖాహార పద్ధతిలో భోజనాలు చేయడం ప్రత్యేకత. గుట్ట పక్కనే ఉన్న మోయ తుమ్మెద వాగులో స్నానం చేసి స్వామి వారిని దర్శనం చేసుకుంటారు. మాఘ అమావాస్య ఒక్క రోజే జాతర జరగడంతో స్వామిని దర్శించుకోవడానికి భక్తులు మూడు కిలో మీటర్లు నడిచి వస్తారు. సిద్ధిపేట, కరీంనగర్, వరంగల్, జనగామ జిల్లాలతో పాటు మహారాష్ట్ర నుంచి పెద్ద ఎత్తున భక్తులు జాతరకు హాజరవుతారు. ఇదిలా ఉంటే జాతర నిర్వహణపై కూరెళ్ల, తంగళ్లపల్లి గ్రామాల మధ్య వివాదం కొనసాగుతుండడంతో ఈసారి అధికారుల ఆధ్వర్యంలో జరుగుతుంది.

### -కూడవెల్లి జాతర

దుబ్బాక మండలం రామేశ్వరంపల్లిలో కూడవెల్లి జాతర జరుగుతుంది. ఈ గ్రామ పరిధిలో కూడవెల్లి వాగు, పక్కనే ఆలయం ఉండడంతో కూడవెల్లి జాతరగా ప్రసిద్ధి చెందింది. జనవరి 29 నుంచి 31వరకు జాతర ఉత్సవాలు నిర్వహిస్తారు. ఇక్కడ రామలింగేశ్వరస్వామి స్వయంభూగా వెలిసినట్లు ప్రతీతి. ఈ జాతరకు ఐదు రోజుల్లో దాదాపు యాభై వేల పైచిలుకు మంది భక్తులు వస్తారు. కూడవెల్లి వాగులో పుణ్య స్నానాలు ఆచరించి రామలింగేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారు. మొదటి రోజు రామేశ్వరంపల్లిలో స్వామి వారి ఉత్సవ విగ్రహాల ఊరేగింపు, మిగతా నాలుగు రోజులు విశేష అర్చనలు, రుద్రాభిషేకం నిర్వహిస్తారు. బుధవారం తెల్లవారు నుంచి మాఘ పుణ్య స్నానాలు ప్రారంభమవుతాయి.

### గుబ్బటి గుట్ట జాతర

నంగునూరు మండలం పాలమాకుల గ్రామ పంచాయతీ పరిధిలోని గుబ్బటి గుట్టపై వెలిసిన దత్తాత్రేయ స్వామిని మాఘ అమావాస్య రోజున దర్శించుకోవడం ఆనవాయితీ. ఈ రోజున భక్తులు అధిక సంఖ్య లో తరలివస్తారు. భక్తులు గుట్టపై ఉన్న పవిత్ర కోనేరులో స్నానాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. సాయంత్రం దత్తాత్రేయ స్వామికి అర్చకులు ప్రత్యేక పూజలు చేసి అనంతరం ఆలయాన్ని మూసి వేసి తిరిగి మాఘ అమావాస్య రోజు తెరవడం ఇక్కడి ప్రత్యేకత.

# టెన్త్ విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్..!!




**హైదరాబాద్** ప్రజా స్వేచ్ఛ

టెన్త్ విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ప్రభుత్వ పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం వేళ స్నాక్స్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అన్ని జిల్లాల డీఈవోలకు స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నర్సింహారెడ్డి 2025, జనవరి 29న ఆదేశాలు జారీ చేశారు. 2025 ఫిబ్రవరి 1వ తేదీ నుంచి మార్చి 20 వరకు మొత్తం 38 వర్కింగ్ డేస్ స్నాక్స్ ఇవ్వాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 2025, మార్చి 21వ తేదీ నుంచి తెలంగాణలో పదవ తరగతి పరీక్షలు జరగనున్న విషయం తెలిసిందే. పరీక్షలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు స్నాక్స్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ నిర్ణయం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా, 2025, మార్చి 21 నుంచి ఏప్రిల్ 2 వరకూ టెన్త్ పరీక్షలు నిర్వహించాలని విద్యా శాఖ నిర్ణయించిన విషయం తెలిసిందే. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపింది. మార్చి 21న ఫస్ట్ లాంగ్వేజ్, 22న సెకండ్ లాంగ్వేజ్, మార్చి 24న ఇంగ్లీష్, మార్చి 26న మ్యాథ్స్, మార్చి 28న ఫిజిక్స్, మార్చి 29న బయోలజీ, ఏప్రిల్ 2న సోషల్ స్టడీస్ ఎగ్జామ్ జరగనున్నాయి.పదో తరగతి పరీక్షల విధానంలో ప్రభుత్వం కీలక మార్పులు చేసిన సంగతి తెలిసిందే. ఇంటర్నల్ మార్కుల విధానంతో పాటు గ్రేడింగ్ విధానానికి స్వస్తి చెప్పింది. ఇక నుంచి వంద మార్కులకూ పరీక్షలు నిర్వహించనున్నది. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ 2024-25 విద్యా సంవత్సరం నుంచే ఈ మార్పులు అమల్లోకి వస్తాయని ప్రకటించారు. రాష్ట్రంలో టెన్త్ క్లాసులో తెలుగు, హిందీ, ఇంగ్లిష్, మ్యాథ్స్, సైన్స్, సోషల్ సబ్జెక్టులుండగా, సైన్స్?లో మాత్రమే బయోలజీ, ఫిజిక్స్ రెండు వేర్వేరు పరీక్షలు నిర్వహిస్తున్నారు. అయితే, ఇప్పటివరకూ ఒక్కో సబ్జెక్టుకు వంద మార్కులు ఉండగా, దాంట్లో 80 మార్కులకు రాత పరీక్ష నిర్వహిస్తుండగా, 20 మార్కులు ఇంటర్నల్ మార్కులు ఉండేవి. ఈ విధానాన్ని ప్రభుత్వం ఎత్తేసింది. ఇక నుంచి వంద మార్కులకూ రాత పరీక్ష నిర్వహించనున్నట్టు ప్రకటించింది. రాష్ట్రంలో 2014 నుంచి పరీక్షల్లో సీసీఈ విధానం అమలు చేస్తున్నారు. దీంతో మూడు నెలలు, ఆరు నెలలు, వార్షిక పరీక్షల విధానం తొలగించి, ఫార్మటీవ్ అసెస్మెంట్-ఎఫ్ఏ, సమ్మెటీవ్ అసెస్ మెంట్-ఎస్ఏ విధానం అమలు చేస్తున్నారు. దీనికి అనుగుణంగానే 2015 నుంచి టెన్త్ పరీక్షల్లో ఇంటర్నల్ మార్కుల విధానం అమల్లోకి తీసుకొచ్చారు. దీని ప్రకారం ఏటా జరిగే నాలుగు ఎఫ్ఏల్లో వచ్చే మార్కుల ఆధారంగా 20 ఇంటర్నల్ మార్కులను టీచర్లు కేటాయించేవారు. రాత పరీక్ష ద్వారా 80 మార్కులు ఉండేవి. అయితే, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఇంటర్నల్ మార్కుల విధానానికి బ్రేక్ పడినట్టైంది.



**తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి**

# ఢిల్లీఎన్నికలు: ఐదు గ్యారంటీలతో కాంగ్రెస్ మేనిఫెస్టో!



**తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి**

**హైదరాబాద్** ప్రజా స్వేచ్ఛ

మరో వారం రోజుల్లో ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ క్రమంలో పార్టీలు హెూరా హెూరిగా ప్రచార కార్యక్ర మాలు నిర్వహిస్తున్నాయి. ఇందులో భాగంగా పార్టీలు ప్రజలకు తాయిలాలు ఎర వేస్తున్నారు. అధికారంలోకి వస్తే తామేం చేస్తామో చెబు తూ ప్రజలను తమవైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ మహిళలకు నెలవారీ భత్యం ? 2,500 మరియు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను హామీ ఇచ్చింది. అదనంగా, ఢిల్లీ నివాసితులకు ?25 లక్షల విలువైన వైద్య చికిత్సను ఉచితంగా అందిస్తామని కాంగ్రెస్ ప్రతిజ్ఞ చేసింది. యువ ఓటర్లను ఆకర్షించ డానికి, ట్రైనీలకు నెలవారీ ?8,500 స్టైఫండ్‌తో పాటు ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాలలో ఒక సంవత్సరం అప్రెంటిస్‌షిప్ ఇస్తామని పార్టీ హామీ ఇచ్చింది. నగరం అంతటా 100 ఇందిరా క్యాంటీన్‌లను ఏర్పాటు చేయాలని యోచిస్తోంది, కేవలం ?5కే భోజనం అందిస్తామని చెబుతోంది ఢిల్లీతో పాటు ఆ పార్టీ అధికారంలో ఉన్న ఇతర రాష్ట్రాల్లో కాంగ్రెస్ పాలనా రికార్డును మేనిఫెస్టో ప్రతిబింబిస్తోందని రాజ్యసభ ఎంపీ అజయ్ మాకెన్ అన్నారు. “మేము వాగ్దానాన్ని అందజేస్తాము. ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ గౌరవించింది మరియు ఢిల్లీలో కూడా అదే చేస్తుంది” అని ఆయన నొక్కి చెప్పారు. 500 రూపాయల సబ్సిడీతో కూడిన ఎల్‌పిజి సిలిండర్‌లు మరియు కుటుంబాలకు ఉచిత రేషన్ కిట్, ఇందులో 2 కిలోల చక్కెర, 1 కిలో వంట నూనె, 6 కిలోల పప్పులు మరియు 250 గ్రాముల టీ ఆకులను కూడా కాంగ్రెస్ హామీ ఇచ్చింది. 25 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా కవరేజీకి మరియు అర్హులైన కుటుంబాలకు ఉచిత రేషన్ కిట్‌ల పంపిణీకి కాంగ్రెస్ హామీ ఇచ్చింది. 22 ఫోకస్ ఏరియాల చుట్టూ రూపొం దించబడిన మేనిఫెస్టోను ఢిల్లీ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్, కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జ్ జైరాం రమేష్‌తో కలిసి ప్రారంభించారు. ఢిల్లీలోని మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఎన్ని కలు ఒకే దశలో ఫిబ్రవరి 5న జరుగుతాయి, ఓట్ల లెక్కింపు మరియు ఫలితాలు ఫిబ్రవరి 26న జరగనున్నాయి...

# అమల్లోకి కోడ్.. కొత్త స్కీమ్స్కు బ్రేక్..!!

## 7 ఉమ్మడి జిల్లాల్లో అమల్లోకి వచ్చిన ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్
## పాత పథకాల అమలు తప్ప.. కొత్తవాటికి నో చాన్స్
## జిల్లాల్లో మంత్రుల శంకుస్థాపనలు బంద్

**హైదరాబాద్** ప్రజా స్వేచ్ఛ రాష్ట్రంలో ఎలక్షన్కోడ్ అమల్లోకి రావడంతో కొత్త స్కీమ్స్కు బ్రేక్ పడింది. 888 82 టీచర్, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఈసీ బుధవారం షెడ్యూల్ రిలీజ్ చేయగా.. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. వరంగల్ -ఖమ్మం- -నల్లగొండ ఉపాధ్యాయ, మెదక్- ¸నిజామాబాద్ - ఆదిలాబాద్- -కరీంనగర్ ఉపాధ్యాయ, మెదక్- - నిజామాబాద్- ఆదిలాబాద్ కరీంనగర్ పట్టభద్రుల స్థానానికి ఎన్నికలు జరగనున్నాయి. దీంతో 7 ఉమ్మడి జిల్లాల్లో దాదాపు 40 రోజులు ఎలక్షన్ కోడ్ అమల్లో ఉండనున్నది. హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో తప్ప మిగతా అన్ని ఉమ్మడి జిల్లాలో కోడ్ వర్తిస్తుంది. ఈ నేపథ్యంలో మార్చి 8 వరకు ఇప్పటికే ప్రకటించిన స్కీమ్స్ను మాత్రమే అమలు చేయొచ్చు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల మంజూరు స్కీమ్లను ప్రారంభించింది. లబ్ధిదారులకు నగదు బదిలీతోపాటు ఫుడ్ సెక్యూరిటీ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల సాంక్షన్ పత్రాలు అందచేసింది. ఇవి ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనసాగనున్నాయి.

### శంకుస్థాపనలు బంద్

ఎమ్మెల్సీ కోడ్ అమల్లోకి రావడంతో జిల్లాల్లో మంత్రులు, ఎమ్మెల్యేల పర్యటనలు తగ్గనున్నాయి. నిత్యం జిల్లాల్లో మంత్రులు, జిల్లా ఇన్ చార్జి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్నారు. కోడ్ అమల్లోకి రావడంతో ఈ ఏడు ఉమ్మడి జిల్లాల్లో శంకుస్థాపనలు బంద్ కానున్నాయి. బుధవారం పలువురు మంత్రులు జిల్లాల పర్యటనలకు వెళ్లాల్సి ఉండగా.. కోడ్ అమల్లోకి రావడంతో వాటిని రద్దు చేసుకున్నారు.


### వరుసగా ఎన్నికలు




ఎమ్మెల్సీ ఎన్నికలు వచ్చే నెల 27న జరగనుండగా.. మార్చి 3న ఓట్ల లెక్కింపు నిర్వహించనున్నారు. ఎన్నికల ప్రక్రియ మార్చి 8న ముగియనున్నది. మరుసటి రోజు ఎన్నికల కోడ్ ముగుస్తుంది. మార్చి 29న 3 ఎమ్మెల్యే కోటా, ఆగస్ట్ 6న హైదరాబాద్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ టర్మ్ సైతం ముగియనున్నది. వీటికి కూడా త్వరలో ఎన్నికల షెడ్యూల్ రానుంది. ఈ లోపే లోకల్ బాడీ ఎన్నికలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని అధికార వర్గాలు చెబుతున్నాయి. వచ్చే నెలలో ఒక దశ లేదా రెండు దశల్లో లోకల్ బాడీ ఎన్నికలు జరిగే అవకాశం ఉండగా.. మార్చిలో ఈ ప్రక్రియ ముగియనుందని సమాచారం. ఇక లోకల్ బాడీ పూర్తయ్యాక మున్సిపాలిటీలు, కార్పొరేషన్ ఎన్నికలను నిర్వహించే అవకాశముందని తెలుస్తున్నది. ఈ ఏడాది చివరలో జీహెచ్ఎంసీ ఎలక్షన్స్ జరగనున్నట్టు సమాచారం. 2020 డిసెంబర్ లో జీహెచ్ఎంసీ ఎన్నికలు జరగ్గా తర్వాత ఏడాది ఫిబ్రవరిలో కార్పొరేటర్లు ప్రమాణ స్వీకారం చేశారు. వీటితోపాటు గ్రేటర్ వరంగల్, ఖమ్మంతో పాటు పలు మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల టర్మ్ కూడా ముగియనున్నది.

### నుంచి బీజేపీ ఎన్నికల ప్రచారం

రాష్ట్రంలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో ప్రచారానికి బీజేపీ రెడీ అయింది. ఫిబ్రవరి 2 నుంచి మూడు సెగ్మెంట్లలో విస్తృతంగా ప్రచారం చేయాలని నిర్ణయించింది. రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, కేంద్రమంత్రి బండి సంజయ్తో పాటు ఎమ్మెల్యేలు, ఎంపీలూ ప్రచారంలో పాల్గొనేలా షెడ్యూల్ రెడీ చేస్తున్నారు. నిజామాబాద్కరీంనగర్ఆదిలాబాద్మెదక్ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి గా మల్క కొమరయ్య, అదే సెగ్మెంట్లో గ్రాడ్యుయేట్ స్థానం నుంచి అంజిరెడ్డి, వరంగల్ఖమ్మయనల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా సరోత్తంరెడ్డి పేర్లను బీజేపీ ఇప్పటికే ప్రకటించింది. వారంతా ప్రస్తుతం ప్రచారాన్ని ప్రారంభించారు. పోలింగ్కు నెల రోజులు కూడా లేకపోవడంతో ఇతర బీజేపీ నేతలు ప్రచారాన్ని వెంటనే ప్రారంభించాలని డిసైడ్ అయ్యారు. ఈ క్రమంలో అన్ని జిల్లా కేంద్రాలు, నియోజకవర్గ కేంద్రాల్లో ఎన్నికల ఆఫీసులను ప్రారంభించేందుకు బీజేపీ రెడీ అయింది. వచ్చేనెల 2న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనున్నట్టు తెలుస్తోంది. ఎన్నికల్లో విజయం సాధించేందుకుగానూ ఇప్పటికే బీజేపీ జిల్లా, అసెంబ్లీ, మండలాల వారీగా ఇన్ చార్జ్ లనూ నియమించింది.



**తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి**

# బిజినెస్

## ట్రంప్ పాలసీలపై కొనసాగుతున్న అనిశ్చితి.. మరో జీవిత కాల గరిష్టానికి బంగారం.. రూ.94 వేలు దాటిన వెండి..!



బంగారం అంటే ప్రతి ఒక్కరికీ ఎంతో ఇష్టం.. అందునా భారతీయ మహిళలు ప్రాణం పెడతారు. ప్రతి పండక్కీ, శుభ కార్యానికి, కుటుంబ వేడుకలకు అవకాశం ఉంటే బంగారం కొనుగోళ్లకు ప్రాధాన్యం ఇస్తారు. వెసులుబాటు లేకుంటే ఉన్న బంగారు ఆభరణాలే ధరిస్తారు. ద్రవ్యోల్బణం నేపథ్యంలో బంగారం పెట్టుబడికి ఆల్టర్నేటివ్ మార్గంగా కూడా ఉంది. అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ అమలు చేసే దిగుమతి సుంకాలు, ఇతర టారిఫ్‌లపై ఇంకా మబ్బు తెరలు వీడలేదు. ట్రంప్ విధానాల్లో స్పష్టత వచ్చే వరకూ బంగారం ధరలు ధగధగ మెరుస్తూనే ఉంటాయి. గురువారం వరుసగా రెండో రోజు దేశ రాజధాని ఢిల్లీలో 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.50 వృద్ధితో రూ.83,800లతో మరో జీవిత కాల గరిష్టాన్ని తాకింది. బుధవారం తులం (99.9శాతం స్వచ్ఛత) ధర రూ.83,750 వద్ద స్థిర పడింది. గురువారం 99.5శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.50 పెరిగి జీవిత కాల గరిష్ట స్థాయి రూ.83,400 వద్ద ముగిసింది. బుధవారం ఇదే బంగారం తులం (99.5 శాతం) ధర రూ.83,350 వద్ద ముగిసింది. గురువారం కిలో వెండి ధర రూ.1,150 వృద్ధితో రూ.94,150 పలికింది. బుధవారం ఇదే కిలో వెండి ధర రూ.93,000 వద్ద నిలిచింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో గోల్డ్ కాంట్రాక్ట్స్ ఫిబ్రవరి డెలివరీ తులం బంగారం ధర రూ. 575 (0.72 శాతం) వృద్ధితో రూ.80,855 మరో జీవిత కాల గరిష్టాన్ని తాకింది. ఏప్రిల్ కాంట్రాక్ట్స్ తులం బంగారం ధర రూ.541 (0.67 శాతం) పెరిగి రూ.81,415 వరకూ ట్రేడయింది. కామెక్స్ గోల్డ్‌లో బంగారం ధర గత వారం రోజులుగా 2.5శాతం పెరిగింది. కిలో వెండి మార్చి డెలివరీ ధర రూ.1,050 (1.14 శాతం) పెరిగి రూ.92,916లకు చేరుకుంది. గురువారం ఇదే కిలో వెండి ధర రూ.91,866 వద్ద స్థిర పడిన సంగతి తెలిసిందే.

## మరోసారి ఉద్యోగుల తొలగింపుకు సిద్ధమైన అమెజాన్




టెక్ ప్రపంచంలో ఎప్పుడేం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. కృత్రిమ మేధ (ఏఐ) రాక, ఆర్థిక మందగమనం, వ్యయ నియంత్రణ చర్యల పేరిట టెక్ దిగ్గజాలు మెటా, ఫేస్‌బుక్, అమెజాన్, గూగుల్ సహా పలు కంపెనీలు లేఆఫ్స్‌కు తెగబడుతున్నాయి. ఆయా సంస్థలు గత ఐదేళ్లలో వేల సంఖ్యలో ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించాయి. కొలువుల కోత ఎప్పుడు తమకు ఎసరు పెడుతుందనే గుబులుతో టెకీలు బిక్కుబిక్కుమంటున్నారు. ఇక కొత్త ఏడాదిలోనూ కొలువుల కోత సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నాయి. తాజాగా ఇ-కామర్స్ దిగ్గజ సంస్థ అమెజాన్ మరోసారి భారీ స్థాయిలో ఉద్యోగుల తొలగింపుకు సిద్ధమైంది. తాజారౌండ్‌లో కమ్యూనికేషన్ విభాగానికి చెందిన ఉద్యోగులను ఇంటికి పంపించేందుకు రెడీ అయ్యింది. కార్యాచరణను సమర్థవంతంగా మార్చడంతో పాటు ఖర్చులను తగ్గించడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ పేర్కొంది. అమెజాన్ కార్యకలాపాల సమర్థతను పెంచేందుకు ఉద్యోగుల తొలగింపు సహాయపడుతుందని కంపెనీ అభిప్రాయపడింది. లేఆఫ్స్‌కు గురైన ఉద్యోగులకు అవసరమైన సాయం చేస్తామని తెలిపింది. కాగా, అమెజాన్ సీఈఓగా ఆండీ జస్సీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి కంపెనీ పునరుద్ధరణ చర్యల్లో భాగంగా వరుసగా ఉద్యోగుల తొలగింపులను ప్రకటిస్తూనే ఉంది. సంస్థ వ్యయ తగ్గింపు చర్యల్లో భాగంగా 2022లో ఏకంగా 27,000 మంది ఉద్యోగులను తొలగించింది. అయితే, తాజా రౌండ్‌లో ఎంతమందిపై ప్రభావం ఉంటుందన్నది మాత్రం తెలియరాలేదు.

## మూడో సెషన్‌లో లాభాల్లో ముగిసిన మార్కెట్లు..

### మూడుశాతం పెరిగిన సిప్లా..!



దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో సెషన్‌లో లాభాల్లో ముగిశాయి. గ్లోబల్ మార్కెట్‌లో మిశ్రమ సంకేతాలతో పాటు వడ్డీ రేట్లపై యూఎస్ రిజర్వ్ యథాతథంగా కొనసాగించిన నేపథ్యంలో మార్కెట్లు లాభాల్లో మొదలయ్యాయి. ఉదయం లాభాలతో మొదలైన మార్కెట్లు పొద్దంతా లాభాల్లోనే కొనసాగాయి. మూడో సెషన్‌లో సూచీలు స్వల్పంగా పతనం కాగా.. చివరి అరగంటలో మళ్లీ కోలుకొని లాభాల్లో ముగిశాయి. గురువారం ఉదయం సెన్సెక్స్ 76,598.84 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 76,401.13 పాయింట్ల కనిష్ఠానికి పడిపోయిన సెన్సెక్స్.. గరిష్ఠంగా 76,962.88 పాయింట్లు వరకు చేరింది. చివరకు 226.85 పెరిగి.. 76,759.81 వద్ద ముగిసింది. ఇక నిఫ్టీ 86.40 పాయింట్లు పెరిగి 23,249.50 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,051 షేర్లు లాభాను నమోదు చేశాయి.మరో 1,734 షేర్లు నష్టపోగా.. 117 షేర్లు మారలేదు. నిఫ్టీలో భారత్ ఎలక్ట్రానిక్స్, హీరో మోటోకార్ప్, భారతీ ఎయిర్‌టెల్, సిప్లా, పవర్ గ్రిడ్ కార్ప్ లాభాలను ఆర్జించాయి. టాటా మోటార్స్, శ్రీరామ్ ఫైనాన్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, బజాజ్ ఫిన్‌సర్వ్, అదానీ పోర్ట్స్ నష్టపోయాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. ఆటో, ఐటీ, మీడియా, కన్స్యూమర్ డ్యూరబుల్స్ 0.4-2 శాతం మధ్య పతనం కాగా.. చమురు, గ్యాస్, పవర్, ఫార్మా, పీఎస్‌యూ, ఎఫ్ఎంసీజీ, రియాల్టీ 0.5శాతం నుంచి ఒకశాతం వరకు మధ్య పెరిగాయి. ఎన్ఎస్ఈలో ఫార్మాస్యూటికల్ దిగ్గజం సిప్లా మూడుశాతం లాభపడగా.. పవర్ గ్రిడ్, మహీంద్రా అండ్ మహీంద్రా రెండూ 2.76 శాతం వృద్ధి చెందాయి. బజాజ్ ఫైనాన్స్ 2.67 శాతం లాభపడింది. చమురు దిగ్గజం ఓఎన్‌జీసీ 2.45శాతం పెరిగింది.

## ఫిబ్రవరి 16న చాంపియన్స్ ట్రోఫీ ప్రారంభోత్సవ వేడుకలు..!

### రోహిత్ లాహోర్‌కు వెళ్లేది అనుమానమే..?



పాకిస్థాన్ వేదికగా ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ జరుగనున్నది. ఫిబ్రవరి 19 నుంచి టోర్నీ జరుగనున్నది. అంతకు ముందు 16న లాహోర్‌లో చాంపియన్స్ ట్రోఫీ ప్రారంభోత్సవం జరుగనున్నది. అయితే, టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ప్రారంభోత్సవానికి హాజరవుతాడా? లేదా తెలియాల్సి ఉంది. సమాచారం మేరకు.. బీసీసీఐ రోహిత్‌ను లాహోర్‌కు పంపేందుకు అవకాశం లేదని తెలుస్తుంది. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ప్రెస్ కాన్ఫరెన్స్, ఫొటోషూట్ కోసమైనా లాహోర్‌కు వస్తారా ? లేదా అన్న విషయంలో ఐసీసీ, పీసీబీ స్పష్టత ఇవ్వలేదు. ఈ విషయంలో బీసీసీఐ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో ఆసక్తికరంగా మారింది.

### ఏం చెప్పని ఐసీసీ

ఫిబ్రవరి 19న కరాచీలోని నేషనల్ స్టేడియంలో పాకిస్థాన్ న్యూజిలాండ్ మధ్య తొలి మ్యాచ్ ముందు షెడ్యూల్ చేసిన కార్యక్రమాల జాబితాకు చైర్మన్ మోహ్సిన్ నఖ్వీ ఆమోదం తెలిపినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఫిబ్రవరి 7న గడాఫీ స్టేడియాన్ని పీసీబీ పునః ప్రారంభించనున్నది. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి షాబాజ్ ఫరీఫ్‌ను, 11న కరాచీలో నేషనల్ స్టేడియం పునః ప్రారంభోత్సవానికి అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీని అతిథిగా ఆహ్వానించారు. ఫిబ్రవరి 16న లాహోర్‌లో జరిగే కెప్టెన్ల ప్రెస్ కాన్ఫరెన్స్, ఫొటోషూట్ కోసం పీసీబీ, ఐసీసీ షెడ్యూల్‌ను రూపొందించినట్లుగా సంబంధిత వర్గాలు తెలిపాయి. ప్రారంభోత్సవ కార్యక్రమం చారిత్రాత్మక లాహోర్ కోటలోని హుజురి బాగ్‌లో జరుగుతుంది. బోర్డుల అధికారులు, ప్రముఖులు, క్రీడా దిగ్గజాలు, ప్రభుత్వ అధికారులను ఆహ్వానించనున్నారు.

### టీమిండియా షెడ్యూల్ ఇలా..

ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో భారత్ తన మొదటి లీగ్ దశ మ్యాచ్ ఆడనుంది. ఫిబ్రవరి 23న చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో తలపడుతుంది. ఆ తర్వాత టీమిండియా జట్టు వారం పాటు విరాం దొరుకుతుంది. మార్చి 2న న్యూజిలాండ్‌తో మ్యాచ్ ఆడుతుంది. భారత జట్టు చివరిసారిగా 2013లో ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీని గెలిచింది. అప్పుడు మహేంద్ర సింగ్ ధోనీ జట్టుకు కెప్టెన్‌గా ఉన్నారు. 2002లో వర్షం కారణంగా ఫైనల్ రద్దయ్యింది. ఆ సమయంలో భారత్, శ్రీలంక జట్లను సంయుక్తంగా విజేతలుగా నిలిచాయి. భారత జట్టు మొత్తం నాలుగు సార్లు ఫైనల్‌కు చేరింది. 2000, 2017లో టీమిండియా చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌కు చేరింది.

# స్పోర్ట్స్

## 4 నెలల తర్వాత ఆడిన షమీ.. దక్కని వికెట్.. మెచ్చుకున్న సునీల్ గవాస్కర్



దాదాపు 14 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత భారత స్టార్ బౌలర్ మహ్మద్ షమీ అంతర్జాతీయ టీ20 మ్యాచ్ ఆడాడు. ఇంగ్లండ్‌తో మూడో టీ20లో తుది జట్టులో చోటుదక్కించుకున్న షమీ మూడు ఓవర్లు బౌలింగ్ చేసి వికెట్లేమీ తీయలేకపోయాడు. మ్యాచ్‌లో వికెట్ దక్కకపోయినా షమీ లిటిల్ మాస్టర్ సునీల్ గవాస్కర్ ప్రశంసలు అందుకున్నాడు.ఎందుకంటే మహ్మద్ షమీ తన రెండో ఓవర్‌లో అద్భుతమైన ఔట్ స్వింగర్ విసిరాడు. ఆ బంతిని ఎదుర్కొన్న ఇంగ్లండ్ బ్యాటర్ జోస్ బట్లర్ ఒక్కసారిగా కంగుతిన్నాడు. ఆ సమయంలో కామెంట్రీ బాక్సులో ఉన్న సునీల్ గవాస్కర్.. షమీని ప్రశంసల్లో ముంచెత్తాడు. 'వారెవ్వా ఆ బంతి చూశారా.. ఎంత అద్భుతంగా పడిందో..' అంటూ కొనియాడారు. ఈ మ్యాచ్‌లో భారత్ 26 పరుగుల తేడాతో ఓడిపోయింది. అయినా ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇండియా 2-1 ఆధిక్యంలో కొనసాగుతున్నది. కాగా మహ్మద్ షమీ 2023 టీ20 వరల్డ్‌కప్ తర్వాత అంతర్జాతీయ టీ20 మ్యాచ్ ఆడటం ఇదే తొలిసారి. 2023 టీ20 వరల్డ్‌కప్ ఫైనల్‌లో గాయం కారణంగా షమీ ఆటకు దూరమయ్యాడు. ఆ తర్వాత సర్జరీ చేయించుకుని రెస్ట్ తీసుకున్నాడు. తర్వాత దేశవాలీ క్రికెట్ ఆడి తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకున్నాడు. దాంతో ఇంగ్లండ్ ఐదు మ్యాచ్‌ల సిరీస్‌కు షమీ జట్టులోకి వచ్చాడు. తొలి రెండు మ్యాచ్‌లలో తుది జట్టులో చోటు దక్కకపోయినా, మూడో మ్యాచ్‌లో అవకాశం వచ్చింది.

## రంజీల్లో అలరించిన మయాంక్ అగర్వాల్..! నిరాశ పరిచిన కేఎల్ రాహుల్..!



భారత జట్టు స్టార్ వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ కేఎల్ రాహుల్ దేశవాళీ క్రికెట్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు. దాదాపు ఐదేళ్ల తర్వాత దేశవాళీ క్రికెట్ ఆడుతున్న రాహుల్ నిరాశ పరిచాడు. కర్ణాటక కెప్టెన్ మయాంక్ అగర్వాల్ మాత్రం అద్భుతమైన హాఫ్ సెంచరీతో అలరించాడు. కర్ణాటక %-% హర్యానా మధ్య గ్రూస్-సీ మ్యాచ్ బెంగళూరు వేదికగా బుధవారం మొదలైంది. ఈ మ్యాచ్‌లో కేఎల్ రాహుల్ కర్ణాటక తరఫున బరిలోకి దిగాడు. అభిమానులు బ్యాట్‌తో అలరిస్తాడని ఆశించగా.. నిరాశపరిచాడు. నెంబర్ త్రీలో బ్యాటింగ్‌కు వచ్చిన రాహుల్ కేవలం 26 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. అన్షుల్ కాంబోజ్ బౌలింగ్‌లో అవుట్ అయ్యాడు. రాహుల్ ఆస్ట్రేలియా పర్యటనలోనూ కాస్త ఇబ్బందికరంగానే కనిపించాడు. స్టార్ ప్లేయర్ కర్ణాటక తరఫున మార్చి 2020లో బెంగాల్‌తో తన చివరి మ్యాచ్ ఆడగా.. చాలా సంవత్సరాల తర్వాత రంజీ మ్యాచ్ ఆడుతుండగా.. బ్యాట్‌తో పరుగుల వరద పారిస్తాడని అభిమానులు ఆశించగా.. రాహుల్ బ్యాట్ మాత్రం మూగబోయింది. ఆస్ట్రేలియా పర్యటనలో రెండు ఇన్నింగ్స్‌లో రాహుల్ రాణించినా.. మిగతా అన్ని ఇన్నింగ్స్‌లో ఫెయిల్ అయ్యాడు. పెర్త్ టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో 77 పరుగులు, గబ్బా టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో 84 పరుగులు మాత్రమే చేశాడు. మిగతా ఎనిమిది ఎన్నింగ్స్‌లో 115 పరుగులు చేశాడు. ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్-గవాస్కర్ సిరీస్‌లో టీమిండియా 1-3 తేడాతో ఓటమి పాలైన విషయం తెలిసిందే. కేఎల్ రాహుల్ ఇంగ్లాండ్‌తో త్వరలో జరిగే మూడు వన్డేల సిరీస్‌తో పాటు ఆ తర్వాత జరిగే చాంపియన్స్ ట్రోఫీ ఆడనుండగా.. అప్పటి వరకు రాహుల్ ఫామ్‌లోకి వచ్చి బ్యాట్‌తో రాణించాలని కోరుకుంటున్నారు. ఇక హర్యానాతో జరిగిన మ్యాచ్‌లో కర్ణాటక కెప్టెన్ మయాంక్ అగర్వాల్ ఆకట్టుకున్నాడు. ఎనిమిది ఫోర్లు, మూడు సిక్సర్ల సహాయంతో 91 పరుగులు చేశాడు. తొలి రోజు ఆటముగిసే సరికి కర్ణాటక ఐదు వికెట్ల నష్టానికి 267 పరుగులు చేసింది. కృష్ణన్ శ్రీజిత్ 18, యశోవర్ధన్ పరంతప్ 27 పరుగులతో నాటౌట్‌గా నిలిచారు.




# నా లైఫ్‌లో అతను ఎంతో ప్రత్యేకం..

స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం తిరిగి సినిమాల్లో బిజీ అవ్వాలని చూస్తుంది. మాయోసైటిస్ కారణంగా ఏడాది పాటు సినిమాలకు దూరంగా ఉంటున్న సామ్ ఇప్పుడు వరుసగా సినిమాలు కమిట్ అవుతుంది. సమంతకు తెలుగు, తమిళ్‌లో చాలా మంది అభిమానులు ఉన్నారు. ఈ ముద్దుగుమ్మ చివరిగా శివ నిర్వాణ దర్శకత్వంలో ఖుషి సినిమాలో నటించింది. ఈ చిత్రంలో నటుడు విజయ్ దేవరకొండకు జోడీగా నటించింది ఈ అమ్మడు.. ఈ చిత్రం తెలుగులోనే కాకుండా తమిళం, మలయాళం, కన్నడ వంటి భాషల్లో కూడా విడుదలై ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ సినిమా తర్వాత నటి సమంత అనారోగ్య సమస్యలతో సినిమాల్లో సినిమాలకు దూరం అయ్యింది. ఏడాది పాటు సినిమాలకు బ్రేక్ తీసుకుంది. ఇక బ్రేక్ తీసుకున్న తర్వాత సోషల్ మీడియాతోనే ఎక్కువ సమయం గడుపుతుంది ఈ చిన్నది. రకరకాల ఫోటోలు, వీడియోలతో పాటు మోటివేషనల్ కొటేషన్స్ కూడా షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది ఈ అమ్మడు. ఇక ఇప్పుడు సామ్ తిరిగి సినిమాలతో బిజీగా మారనుంది. ఇటీవలే రెండు మూడు సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇదిలా ఉంటే సమంత సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఫోటోలు , మోటివేషనల్ కొటేషన్స్ షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. కాగా సమంత రీసెంట్ గా చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. చిన్మయి భర్త రాహుల్ రవీంద్రన్ తనకు బెస్ట్ ఫ్రెండ్ అని తెలిపింది. మయోసైటిస్ కోసం చికిత్స తీసుకుంటున్న సమయంలో ప్రతిరోజు అతను తన దగ్గరకు వచ్చిన ఎంతో ధైర్యం చెప్పేవాడని, కొంత సమయం నాతో గడిపి జోక్స్ వేస్తూ తనను నవ్వించేవాడని, చిన్మయి కూడా తనకు బెస్ట్ ఫ్రెండ్ అని తెలిపింది. జీవితంలో వారిని ఎప్పటికీ వదులుకోను అని సామ్ చెప్పుకొచ్చింది.



# సాయిపల్లవి పారితోషికం పెంచిందా?

దక్షిణాదిలో సాయిపల్లవికి అగ్ర హీరోలతో సమానమైన ఇమేజ్ ఉంది. అభిమానగణం కూడా ఎక్కువే. గత ఏడాది ‘అమరన్’ సినిమాలో సాయిపల్లవి నటనకు సర్వత్రా ప్రశంసలు దక్కాయి. ఈ చిత్రం మూడొందల కోట్లకుపైగా వసూళ్లను సాధించి ఆమె కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. ఈ నేపథ్యంలో సాయిపల్లవి తన పారితోషికాన్ని భారీగా పెంచిందని తమిళ మీడియాలో వార్తలొస్తున్నాయి. ప్రస్తుతం ఈ భామ తెలుగులో ‘తండేల్’తో పాటు బాలీవుడ్‌లో రెండు చిత్రాల్లో నటిస్తున్నది. అమరన్’ చిత్రానికి మూడుకోట్ల పారితోషికం అందుకున్న ఆమె..‘తండేల్’కు ఐదు కోట్లు స్వీకరించిందని ప్రచారం జరుగుతున్నది. ఈ వార్తల్లో నిజానిజాలు ఎలా ఉన్నా సాయిపల్లవి గురించి బాగా తెలిసిన వారు మాత్రం ఆమెకు రెమ్యునరేషన్ పట్టింపులు అస్సలు ఉండవని చెబుతారు. సినిమాల విషయంలో మంచి కథలు, పాత్రలకే అధిక ప్రాధాన్యం ఇస్తుందని, పారితోషికం విషయంలో డిమాండ్ చేసిన సందర్భాలు లేవన్నది ఇండస్ట్రీ మాట. ‘పడి పడి లేచె మనసు’ సినిమా ఫెయిల్యూర్ కావడంతో ఆమె తన పారితోషికాన్ని కూడా వదులుకుందని అంటారు. సాయిపల్లవి నాగచైతన్యతో కలిసి నటించిన ‘తండేల్’ ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకురానుంది.



# స్టార్ యాక్టర్ చేతికి అనుపమ పరమేశ్వరన్ పరదా థియాట్రికల్ రైట్స్

అనుపమ పరమేశ్వరన్ లీడ్ రోల్‌లో నటిస్తున్న చిత్రం ‘పరదా’ . మలయాళ నటి దర్శన, సంగీత కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సినిమా బండి ఫేం ప్రవీణ్ కాండ్రేగుల దర్శకత్వం వహిస్తున్నాడు. శ్రీధర్ మక్కువ, విజయ్ డొంకాడ నిర్మిస్తున్న ఈ మూవీ ఫస్ట్ లుక్‌తోపాటు టీజర్‌ను కూడా విడుదల చేయగా.. మంచి స్పందన వస్తోంది. కాగా ఈ సినిమా మలయాళ వెర్షన్‌కు సంబంధించిన వార్త ఒకటి బయటకు వచ్చింది. ఈ మూవీ మలయాళ థియాట్రికల్ హక్కులను పాపులర్ మాలీవుడ్ స్టార్ యాక్టర్ దుల్కర్ సల్మాన్ సొంతం చేసుకున్నాడు. హొంబ్యానర్ వేఫరెర్ ఫిలిమ్స్‌లో పరదా చిత్రాన్ని విడుదల చేయనున్నారు. మిస్టికల్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ చిత్రం సంప్రదాయపు కట్టుబాట్లు మహిళలను ఎలా అణచివేస్తున్నాయి. ఎలా ఎదగకుండా అణగదొక్కుతున్నాయి.. వాటిని దాటి మహిళలు ఎలా ఎదుగుతున్నారు అనే కాన్సెప్ట్ తో రాబోతున్నట్లు టీజర్ హింట్ ఇచ్చేస్తుంది. అనుపమ, దర్శన కేరళ నటీమణులు కావడం.. దుల్కర్ సల్మాన్‌కు కూడా హోం స్టేట్ కావడంతో మలయాళంలో సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ అవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.




# ఫిబ్రవరిలో యాక్షన్ షురూ

ఎన్టీఆర్ కథానాయకుడిగా ‘కేజీఎఫ్’ ఫేమ్ ప్రశాంత్‌నీల్ దర్శకత్వంలో పాన్ ఇండియా చిత్రం తెరకెక్కబోతున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన ప్రీప్రొడక్షన్స్ పనులు కూడా చివరి దశకు చేరుకున్నాయి. తాజా సమాచారం ప్రకారం ఫిబ్రవరిలో ఈ సినిమా సెట్స్‌మీదకు వెళ్తుందని తెలిసింది. ఎన్టీఆర్‌ను అత్యంత శక్తివంతంగా ఆవిష్కరిస్తూ ఇంటెన్స్ యాక్షన్ డ్రామాగా దర్శకుడు ప్రశాంత్‌నీల్ ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారని చెబుతున్నారు. ఈ సినిమాకు ‘డ్రాగన్’ అనే పేరు పరిశీలనలో ఉన్నట్లు సోషల్‌మీడియాలో ప్రచారం జరుగుతున్నది. త్వరలో టైటిల్‌ను అధికారికంగా ప్రకటించే అవకాశముంది. ఇదిలా వుండగా ఎన్టీఆర్– హృతిక్‌రోషన్ నటిస్తున్న మల్టీస్టారర్ ‘వార్–2’ షూటింగ్ పూర్తిచేసుకుంది. ఈ ఏడాదే ప్రేక్షకుల ముందుకురానుంది.



# ఇప్పుడు వాళ్లకు అవసరం..

## బాలీవుడ్‌పై రెజీనా కసాండ్రా ఆసక్తికర వ్యాఖ్యలు

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో చాలా కాలం బాలీవుడ్ దే హవా నడిచిందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. అయితే రాను రాను హిందీ సినిమాల హవా తగ్గిపోయి దక్షిణాది చిత్రాల ఇమేజ్ పెరిగిపోయింది. ఇప్పుడు హిందీ సినిమాలో సౌతిండియన్ యాక్టర్లున్నారంటే క్రేజ్ అమాంతం పెరిగిపోతుందంటే.. దక్షిణాది యాక్టర్లు ఎలాంటి ప్రభావం చూపించారో అర్థం చేసుకోవచ్చు. ఇదే విషయం గురించి చిట్‌చాట్‌లో మాట్లాడింది రెజీనా కసాండ్రా మగిజ్ తిరునేని డైరెక్షన్‌లో అజిత్ కుమార్ నటిస్తోన్న పట్టుదలలో వన్ ఆఫ్ ది ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది రెజీనా. ప్రస్తుత పరిస్థితుల గురించి రెజీనా మాట్లాడుతూ.. బాలీవుడ్‌లో గతంలో క్లిష్ట పరిస్థితులుండేవి. సౌతిండియన్ యాక్టర్లకు అక్కడ అవకాశాలు దొరకడం కష్టంగా ఉండేది. అప్పట్లో మీరు సౌత్ నుంచి వచ్చారని తెలిస్తే అవకాశాలు ఇచ్చేవాళ్లు కాదు. దీనికి భాషాపరమైన ఇబ్బందుకు కూడా కారణం కావొచ్చు. కానీ కరోనా తర్వాత ఇండస్ట్రీలో పరిస్థితులు మారిపోయాయి. సౌతిండియా యాక్టర్లకు వాళ్లు కూడా అవకాశాలిస్తున్నారు. తమ సినిమాలకు ఎక్కువ మంది ప్రేక్షకులకు చేరవేయాలంటే దక్షిణాది నటీనటులను ఎంపిక చేయడం తప్పనిసరైందంటూ చెప్పుకొచ్చింది. అంతేకాదు తాను హిందీ సినిమాకు సైన్ చేశానని.. త్వరలోనే వివరాలు కూడా షేర్ చేసుకుంటానంది. పట్టుదల సినిమాలో నాది పాజిటివ్ రోల్ లేదా నెగెటివ్ రోల్ అని మాట్లాడుకుంటున్నారు.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492